అనుదినం.. జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



విద్యారంగం

గురువారం 13 జూన్ - 2024 I నిజామబాద్-కామారెడ్డి I
ప్రత్యేక సంచిక 12

ప్రభుత్వ స్కూళ్లల్లోనూ అత్యుత్తమ ఫలితాలు

- ప్రభుత్వాల చొరవతో బడుల్లో సకల సౌకర్యాలు
- ఉపాధ్యాయుల కృషితో 'పది'లో ఉత్తమ ఫలితాలు
- డీఈవో దుర్గాప్రసాద్



మాట్లాడుతున్న డీఈవో దుర్గాప్రసాద్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ స్కూళ్లను ఇంగ్లీష్ మీడియంలోకి అప్‌గ్రేడ్ చేసినట్టు డీఈవో దుర్గాప్రసాద్ తెలిపారు. ప్రభుత్వాలు ప్రభుత్వ స్కూళ్ల బలోపేతానికి చర్యలు తీసుకుంటుండటంతో స్కూళ్లల్లో సకాల సౌకర్యాలు కల్పించామని, కార్పోరేట్ హంగులతో బడులను తీర్చిదిద్దినట్టు తెలిపారు. ఇటీవల విడుదలైన పదోతరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సైతం అత్యుత్తమ ఫలితాలు సాధించినట్టు తెలిపారు. నూతన విద్యాసంవత్సరం పున: ప్రారంభమవుతున్న నేపథ్యంలో నవతెలంగాణకు డీఈవో ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే..

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరైన సమయాలలో తరగతి గదులలో విద్య అందించడంతోపాటు, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్కులను సాధించుటకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

పదిలో ఉత్తమ ఫలితాలు

తర గతి గదు లలో ఉపాధ్యాయులు బోధించే అంశాలలో వెనుకబడి ఉన్నా.. ప్రతి ఒక్క విద్యార్థికి ప్రత్యేకంగా సాయంకాలం సమయంలో పాఠశాల ముగిసిన తర్వాత రెండు గంటల సమయం ప్రత్యేకంగా కేటాయిస్తున్నారు. అర్థం కాని అంశాలను తెలుసుకొని కూర్చోబెట్టుకుని, విద్యార్థులకు తరగతి గదిలో అర్థం కాని అంశాలను ఉపాధ్యాయులు మరోసారి వివరించి, విశ్లేకరించి అర్థమయ్యే విధంగా వెల్లడిస్తున్నారు. తద్వారా పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ స్కూళ్ల నుంచి ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తమ మార్కులు 10 జీపీఏ లు సాధించినట్టు తెలిపారు.

క్రీడలతో పాటు సకల సౌకర్యాలు

ప్రభుత్వం విద్యను అందించుటకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, రెసిడెన్షియల్స్, కేజీబీవీలు, గురుకులలు, కేంద్రీయ విద్యాలయలనూ ఏర్పాటు చేసింది. జిల్లా వ్యాప్తంగా మొత్తంగా 1283 ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం విద్యను అందిస్తుంది. మిగతా 3లో..

పాఠశాలలకు కొత్తరూపు

- అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి పనులు
- బోధన్ నియోజకవర్గంలో 60-80శాతం పనుల పూర్తి

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం శిథిలావస్థకు చేరిన పాఠశాలల మరమ్మతులకు కార్యాచరణ చేపట్టింది. గత కొన్ని సంవత్సరాలుగా నిరాదరణకు గురైన ప్రభుత్వ పాఠశాలను ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేసింది. పాఠశాలలో నాపరాళ్లు పగిలి అస్తవ్యస్తంగా మారడంతో దాంతో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పాఠశాలలను గుర్తించి వాటి మరమ్మతులకు కావలసిన నిధులను మంజూరు చేసింది.

బోధన్ నియోజకవర్గంలో 146 పాఠశాలలకు ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి గుర్తించి నిధులను మంజూరు చేసింది. బోధన్ మండలంలో 40 పాఠశాలలు, సాలూర మండలంలో 10 పాఠశాలలు, బోధన్ అర్బన్‌లో 25 పాఠశాలలు, రెంజల్ మండలంలో 18 పాఠశాలలు, ఎడపల్లిలో 24 పాఠశాలలు, నవీపేట్‌లో 39 పాఠశాలలు ఎంపికచేసి వాటికి అవసరమైన నిధులను మంజూరు చేసింది. మంజూరైన నిధులతో టాయిలెట్స్, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, మైనర్ రిపేర్లు, బాలికల మూత్రశాలలు లాంటివి ఏర్పాటు చేయవలసి ఉంటుంది.


పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన నీటి ట్యాంకు


పూర్తయిన మరుగుదొడ్లు, మూత్రశాలల మరమ్మతు పనులు

బోధన్ మండలంలో నర్సాపూర్, సాలూర మండలంలో తగ్గెల్లి పాఠశాలలో పూర్తిస్థాయిలో పనులు పూర్తయ్యాయి. మరిన్ని పాఠశాలల్లో పనులు 60 నుంచి 80 శాతం వరకు పనులు పూర్తయ్యాయి. ఈసారి విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కోసం సరికొత్త రీతిలో వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేస్తున్నారు. సిమెంట్ దిమ్మెను నిర్మించి అందులో స్టీల్ వాటర్ ట్యాంకును బిగిస్తున్నారు. దాంతో భవిష్యత్తులో ట్యాంకులో నాచు ఏర్పడకుండా పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందే అవకాశం ఉంటుంది. అలాగే టాయిలెట్స్ నిర్మాణంలో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు టైల్స్ లాంటివి వేయకుండా ఫ్లోరింగ్ పనులు చేపడుతున్నారు. విద్యార్థులు టైల్స్‌పై జారి పడకుండా ఆయన సూచించారు. అలాగే పలుచోట్ల తరగతి గదులలో వరండాలలో నాపరాళ్ళు పగిలిపోయి అస్తవ్యస్తంగా మారాయి. అందులో విషపురుగులు వచ్చి చేరుతుండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న ఘటనలు వెలుగు చూశాయి. దాంతో నాపరాళ్లను తొలగించి ఫ్లోరింగ్ చేపట్టారు. పలుచోట్ల నాపరాళ్లను తొలగించి కొత్త వాటిని బిగించారు. దాంతో పాఠశాలలో మరమ్మతు పనులు పూర్తికావడంతో పాఠశాలలు కొత్త రూపాన్ని సంతరించుకున్నాయి.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో..

గతంలో పాఠశాల విద్యా కమిటీ అంటూ ఎస్ఎంసి కమిటీలు ఉండేవి. ప్రస్తుతం ఏర్పడిన నూతన ప్రభుత్వం ఎస్ఎంసి కమిటీలను రద్దుచేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలకు మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టడానికి చర్యలు చేపట్టింది. 50వేల బడ్జెట్ వరకు గల పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో, లక్ష రూపాయల బడ్జెట్ ఆపైన మంజూరైన పనులను టెండర్ రూపంలో అప్పగించి చేపడుతున్నారు. దాంతో ప్రస్తుతం బోధన్ నియోజకవర్గంలో ప్రతి పాఠశాలలో మరమ్మతు పనులు జరుగుతున్నాయి. పాఠశాలలో పనులు జరుగుతున్న సందర్భంగా వాటికి కొత్త కళా సంతరించుకుంది. ప్రస్తుతం నూతన ప్రవేశాలు కొనసాగుతున్న సందర్భంగా పాఠశాల అభివృద్ధిని చూసి విద్యార్థులు మరింతగా పెరిగే అవకాశం ఉంది.

త్వరలో మరమ్మతు పనులు పూర్తి చేస్తాం

బోధన్ ఉమ్మడి మండలంలో చేపడుతున్న పాఠశాలల అభివృద్ధి పనులు, మరమ్మతు పనులు లాంటివి ఇప్పటికే 80శాతం వరకు పూర్తయ్యాయి. మరో నాలుగైదు రోజుల్లో ఆ పనులను పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నాం. నూతనంగా పాఠశాలలో చేరే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పనులు చేపడుతున్నాం. అవి త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి చేస్తాం.

- ఎంఈఓ నాగనాథ్, బోధన్

ఉపాధ్యాయుల ఉత్తమ బోధన.. విద్యార్థుల వందశాతం ఉత్తీర్ణత

గురుకుల పాఠశాలకు, కళాశాలకు వన్నెతెచ్చిన బాలికలు

నవతెలంగాణ-ఎడపల్లి

ఉపాధ్యాయుల నాణ్యమైన విద్య బోధనతోనే ఎడపల్లి మండల పరిధిలో గల తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల బాలికలు పాఠశాలకు, కళాశాలకు మంచి పేరు తెచ్చారు. 2023-2024 విద్య సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో బాలికలు తమ నైపుణ్యాన్ని కనబరిచారు.



ఎడపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాల భవనం

పదవ తరగతిలో 70 మంది బాలికలకుగానూ 70 మంది బాలికలు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో జి.రమ్య 10/10 జీపీఏ, నితీష 10/10 జీపీఏ సాధించి రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో మండల స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. అలాగే ఇంటర్ బైపీసీ సెకండ్ ఇయర్‌లో ఎ.అంజలి 979 మార్కులు సాధించింది. ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో కె.అక్షయ 978 మార్కులు సాధించింది. ఈ పాఠశాల, కళాశాలకు దూర ప్రాంతాల నుంచి నిరుపేద బాలికలు చదువుకునేందుకు వస్తుంటారు. వారికోసం కళాశాలలో సకల సౌకర్యాలున్నాయి. ఇక్కడ విద్య బోధనతో పాటు, క్రీడ పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దుతున్నారు.

పాఠశాలలో ఉపాధ్యాయుల సమయపాలన పాటిస్తూ బాలికలకు నాణ్యమైన విద్యను బోధిస్తున్నారు. అలాగే పౌష్టికాహారంతో పాటు అల్పాహారాన్ని పాలు సైతం ప్రతి ఆదివారం మటన్ వండి పెడుతున్నారు.

బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం

ఎడపల్లి మండల పరిధిలో గల తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాలలో చదువుకుంటున్న బాలికల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. బాలికలు చదువులో రాణించేందుకు ఉపాధ్యాయ బృందం మరింత కృషి చేస్తున్నారు. బాలికల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నాం. బాలికల ఆరోగ్యంగా ఉంటేనే చదువుతో పాటు క్రీడలలో రాణిస్తారు.

- గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుహాసినిరెడ్డి

సమిష్టి కృషి.. ఉత్తమ ఫలితం

ఆదర్శంగా నిలుస్తున్న ఎడపల్లి జిల్లా పరిషత్ పాఠశాల


ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఆంగ్ల తెలుగు మధ్యమం పాఠశాల

నవతెలంగాణ-ఎడపల్లి

ప్రభుత్వ ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఉత్తమ ఫలితాలు సాధించింది నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఆంగ్ల తెలుగు మధ్యమం పాఠశాల. 2023-24 విద్యా సంవత్సరానికి గానూ వార్షిక పరీక్షల్లో బాలబాలికలు మంచి మార్కులు సాధించారు. 75 మంది బాలబాలికలకు గానూ 71 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎన్.సౌమ్య 8.3 జీపీఏ, డి.శృతి 8.3 జీపీఏ సాధించగా.. ఎం.సౌమ్య 8.3 జీపీఏ సాధించారు. ఉపాధ్యాయులు చెప్పిన బోధన అంశాలను, బాలబాలికలు శ్రద్ధగా విని కష్టపడి పదవ తరగతిలో మంచి పేరు తెచ్చుకున్నారు. 71 మంది బాలబాలికలు ఉత్తీర్ణత సాధించగా ఇటు పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు వచ్చింది.

అందరి సహకారంతోనే మంచి ఫలితాలు



ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఆంగ్ల తెలుగు మాధ్య పాఠశాలలో బాల బాలికలు బాగా చదివి రాణించారు. ఉపాధ్యాయులు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించడం.. విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించి చదవడంతో మంచి ఫలితాలు వచ్చాయి. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చారు. ఉపాధ్యాయుల బోధన తీరు, క్రమశిక్షణ, క్రీడలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. **- పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు**

ఈసారి ఉత్తీర్ణత పెంచుతాం

- గతేడాది లోపాలను సవరించుకుంటాం
- వృత్తివిద్య కోర్సుల పట్ల ఆసక్తి కనబరుస్తున్న విద్యార్థులు
- జిల్లా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం


మాట్లాడుతున్న షేక్ సలాం

నవతెలంగాణ-కామారెడ్డి

'రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఫలితాల్లో కామారెడ్డి జిల్లా వెనుకంజలో నిలిచింది. అందుకు గల కారణాలను విశ్లేసించాం. అధ్యాపకుల కొరతతో విద్యార్థులపై సరిగ్గా దృష్టిసారించలేక పోయాం. నివేదికను ఉన్నతాధికారు లకు అందజేశాం. లోపాలను అధిగమించి ఈసారి ఇంటర్ మీడియట్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని' జిల్లా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు. విద్యాసంవత్సరం పున:ప్రారంభమవుతున్న వేళ.. నవతెలంగాణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే..

కొత్తగా జూనియర్ కాలేజీలు మంజూరు

జిల్లా వ్యాప్తంగా 18 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. వీటికి అదనంగా గతేడాది బీబీపేట్, నిజాం సాగర్‌లో కొత్తగా జూనియర్ కాలేజీలు ప్రభు త్వం ప్రారంభిం చింది. అడ్మిషన్‌లు పెంచేందుకు కృషి చేస్తున్నాం. ప్రతి కాలేజీలో లెక్చరర్ ప్రిన్సిపల్ అటెండర్ అందరిని కలుపుకొని 30 వరకు స్టాప్ ఉండాలి. అదనంగా పెంచేందుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేవు. అధ్యాపకుల కొరతపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేశాం.

'అపార్ట్‌మెంట్' కాలేజీలకు నోటీసులు

జిల్లా కేంద్రంలో పలు ప్రయివేటు జూనియర్ కాలేజీలు అపార్ట్‌మెంట్‌లలో కొనసాగుతుండటంపై ఇది వరకే నోటీసులు జారీ చేశాం. కొత్త భవనాలు దొరకగానే అందులోకి మారుస్తామని సదరు యజమానుల నుంచి వివరణ వచ్చింది. నిబంధనలు పాటించని కాలేజీలపై చర్యలు తీసుకుంటాం. అనుమతి లేకుండా కొనసాగుతున్న దోమకొండలో గీర్వాణి కళాశాలను, మాచారెడ్డిలో ఓ కళాశాలను మూసివేయించాము.

వృత్తివిద్యాకోర్సుల పట్ల విద్యార్థుల ఆసక్తి

గతంతో పోలిస్తే వృత్తివిద్యా కోర్సుల పట్ల విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు. జిల్లాలో ప్రస్తుతం 19 వృత్తివిద్య కోర్స్ కళాశాలలో ఉన్నాయి. కొన్ని కళాశాలలో అడిషనల్‌గా ఒకేషనల్ కోర్సులని నడిపిస్తున్నారు.

ఉత్తీర్ణత శాతం పెంచేలా చర్యలు

గతేడాదితో పోలిస్తే ఈసారి ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తున్నాం. పుస్తకాలను ఇప్పటి నుండే విద్యార్థులకు అందజేస్తున్నాం. పుస్తకాల కొరత లేకుండా చూస్తున్నాం. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి కృషి చేస్తాం. ఇందులో వారి తల్లిదండ్రులను భాగస్వామ్యాన్ని చేసేలా ప్రణాళికలు రూపొందించాం.

ప్రభుత్వ స్కూళ్లల్లోనూ అత్యుత్తమ ఫలితాలు

-మొదటిపేజీ తరువాయి

మారుమూల గ్రామాల్లో సైతం ప్రభుత్వ స్కూళ్ల కొనసాగుతున్నాయి. ప్రత్యేకంగా రెసిడెన్షియల్స్, గురుకులాలలో పౌష్టికాహారం అందిస్తూ ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నాము. ప్రతి ప్రభుత్వ స్కూల్‌కు గ్రౌండ్ ఉంటుంది. క్రీడలు నేర్పిస్తున్నాము. సకల సౌకర్యాలు కల్పించాము. దీంతో ప్రభుత్వ స్కూళ్లల్లో అడ్మిషన్‌లు పెరుగుతున్నాయి. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 1,43,778 మంది విద్యార్థులు ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకుంటున్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలతో హంగులు

జిల్లా వ్యాప్తంగా 33 మండలాలలో ఉన్న 793 ప్రభుత్వ స్కూళ్లను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట అన్ని స్కూళ్లల్లో సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేశాం. మైనర్ రిపేర్‌లను గుర్తించి మరమ్మతులు చేయించాం. అసౌకర్యాలను సౌకర్యవంతంగా తీర్చిదిందుకు ఎస్టిమేషన్ వేసి స్క్రు టిని చేసి ప్రభుత్వానికి పంపించామని అందుకు ప్రభుత్వ పాఠశాలను అమ్మ ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిందుకు, సౌకర్యాలు కల్పించుటకు మరమ్మతులు చేయుటకై 4082.83 లక్షల నిధులు అవసరం ఉందని ఎస్టిమేషన్ పంపడంతో ప్రభుత్వం మరమ్మతుల నిమిత్తమే ప్రస్తుతం 408.31 లక్షల రూపాయలను అడ్వాన్సుగా రిలీజ్ చేసింది. అందులోనూ సీవిల్ వర్క్స్ నిమిత్తమే 64.60 లక్షలు ఖర్చు చేశాము. ప్రభుత్వం నిర్ణయించుకున్న అమ్మ ఆదర్శ పాఠశాలను విస్తృతంగా పనుల చేయిస్తూ పాఠశాలలను అందంగా తీర్చిదిద్దీపనడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అని అన్నారు.

ఉపాధ్యాయుల ఖాళీల వివరాలు అందజేశాం

ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు ఎంత మంది ఉపాధ్యాయులు అవసరం ఉందో దానికి సంబంధించిన పూర్తి వివరాలను ఆదికారులకు నివేదించాం. ప్రభుత్వం ఇప్పుడు ట్రాన్స్‌ఫర్ ఆయిన తరువాత మిగిలి ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్యను బట్టి తరగతి గదిలో ఉపాధ్యాయుల ఆధారంగా విద్యార్థులకు విద్యను అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందుకు వెళ్తామని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలకే జై


లింగంపేట్‌లోని బాలికల స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు(ఫైల్)

- లింగంపేట్‌లో ప్రభుత్వ స్కూళ్ల వైపు విద్యార్థుల ఆసక్తి
- కార్పొరేట్ దిశగా విద్యా బోధన
- ఫలితాల్లో ముందంజ

నవతెలంగాణ-లింగంపేట్

మారుల గ్రామీణ ప్రాంత వాసులతోపాటు పట్టణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారు. లింగంపేట్ మండలంలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు జై కొడుతూ ప్రయివేటు పాఠశాలకు బై బై చెప్తున్నారు. దీంతో ప్రభుత్వ స్కూళ్లల్లో ప్రవేశాలు పెరుగుతుండటం గమనార్హం. పాఠశాలలో కార్పొరేట్‌కు దీటుగా విద్యాబోధన డిజిటల్ తరగతులు ఆంగ్ల బోధన చేపట్టడంతో పేద ధనిక తేడా లేకుండా ప్రభుత్వ పాఠశాలల వైపే ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు సాధించడంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రతి సంవత్సరం మందంజలో ఉన్నాయి.


ప్రతిభకనబరిచిన విద్యార్థులకు సన్మానం(ఫైల్)

గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటుకున్నాయి. దీంతో విద్యార్థులు ప్రైవట్ పాఠశాలలో వెళ్లడానికి ముందుకు వస్తలేరు. లింగంపేట్ మండలంలో ఆయా గ్రామాల్లో 79 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ప్రాథమిక 57, ఉచ్చతర 6, ఉన్నత 13 పాఠశాలలో ఉన్నాయి. మూడు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 4976 విద్యార్థులు చదువుకుంటుండగా.. మూడు ప్రయివేటు స్కూళ్లల్లో సుమారు 400 మంది విద్యార్థులు మాత్రమే చేరడం గమనార్హం.

ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలను రూపురేఖలు మార్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం పట్టి కార్పొరేట్ దీటుగా విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడానికి కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసింది. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు మూత్రశాలలో విద్యుత్తు అదనపు గదులు తాగునీరు తదితర పనులు పళ్ళు చేపడుతూ పాఠశాలకు పూర్వ వభవం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి కార్పొరేట్ పాఠశాలలో ఉన్న పాఠశాలలకు వెళ్లకుండా ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను చదివిస్తున్నారు

డిజిటల్ బోధన.. ఆంగ్లంపై ఆసక్తి

పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో డిజిటల్ విద్యాబోధన చేస్తున్నారు. ఇందులో భాగంగా పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతోంది. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తూ ఆధునిక సాంకేతికతను జోడిస్తుంది. విద్యార్థులకు డిజిటల్ బోధన అందించేలా గ్రీన్ బోర్డ్‌ను ఏర్పాటు చేసి మధ్యలో 75 ఇంచుల టచ్ స్క్రీన్ అమరుస్తారు. గ్రీన్ బోర్డు ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి యూ ట్యూబ్, యాప్‌ల ద్వారా పాఠాలు బోధించేందుకు ఇంటర్నెట్ ద్వారా స్క్రీన్‌పై డిజిటల్ బోధన చేస్తున్నారు.

విద్యార్థులకు సులవుగా పాఠ్యాంశాలు అర్థమయ్యేలా డిజిటల్ క్లాసులు ఎంతో ఉపయోగపడుతున్నాయి. కలెక్టర్ సహకారంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ పాఠశాలలుగా మారుస్తున్నారు. ప్రపంచీకరణతో సకల దేశాల సమాజాలు వేగంగా విస్తరిస్తున్న కాలమిది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ అవకాశాలను అందరూ అందిపుచ్చుకోవాలన్న ఆకాంక్షతో గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు, బలహీన వర్గాల భావితరాలకు ఇంగ్లీష్ విద్యను సమకూర్చాలని సంకల్పించారు. నేడు శాస్త్ర, సాంకేతిక రంగాల అభివద్ధితో పాటు గ్లోబల్ మొబిలిటీ అనునిత్యం పెరుగుతోంది. ముఖ్యంగా సేవారంగంలో అంతర్జాతీయ అవకాశాలు మనదేశంలోని ఐటీ కంపెనీలకు విశేషంగా వస్తున్నాయి. ఉన్నత విద్యారంగంలో కూడా సైన్స్, మెడిసిన్, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్, కామర్స్ కోర్సుల ప్రాధాన్యత పెరుగుతున్నది. ఉపాధి పొందడానికి ఆయా ఐటి కంపెనీలకు యువ సుశిక్షిత వత్తి నిపుణుల అవసరం నేడు చాలా ఉంది. కనుక రాష్ట్రంలో మానవ వనరులను అభివద్ధి చేయవలసిన అవసరం ఉంది. యువతీ యువకుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాల సమున్నత వికాసమే ఆ అభివద్ధిని నిర్ణయాత్మకంగా నిర్వచిస్తుంది.

ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల ముందంజ

ప్రతి సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో ముందంజలో ఉంటుంది. ప్రైవేటుకు దీటుగా తమ సత్తాను చాటుకుంటుంది. మంచి విద్యాబోధన క్రమశిక్షణ విద్యార్థుల పట్టుదల ఉపాధ్యాయుల ఉత్తమ బోధన చేపట్టడం వల్ల నవోదయ, త్రిబుల్ ఐటీ 10వ తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించుకుంటూ ముందుకు దూసుకెళ్తున్నారు.

మండలంలో ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో 2022-23 విద్యా సంవత్సరంలో 499 విద్యార్థులు పరీక్షలు రాయగా 473 శాతం ఉత్తీర్ణత సాధించారు. లింగంపేట బాలుర ఉన్నత పాఠశాల కు చెందిన సాయి తేజ 10/10 జిపిఎస్ సాధించారు. అదేవిధంగా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన శంభుజి 10/10 గ్రేడ్ సాధించి మండల విద్యా సంవత్సరం గాను 546 విద్యార్థులు పరీక్షలు రాయగా 516 ఉత్తీర్ణత సాధించారు. 94 శాతము ఉత్తీర్ణత వచ్చింది. బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఐలాపూర్ గ్రామానికి చెందిన కష్ణవేణి 9.8 గ్రేట్ సాధించి మండల టాపర్గా నిలిచారు. అదేవిధంగా సౌమ్య 9.7 స్రవంతి 9.7 గ్రేట్ సాధించారు. మండలంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల మైనార్టీ గురుకుల పాఠశాల తో పాటు శెట్టిపల్లి సంగారెడ్డి శెట్టిపల్లి లింగంపేట బాలురన్నతో పాఠశాల బాలికలు ఉన్నత పాఠశాల జల్దిపల్లి సజ్జనపల్లి భవానిపేట్ పోతాయపల్లి లింగంపల్లి లింగంపేట్ శెట్టిపల్లి పరిమళ నల్లమడుగు మోతే తో పాటు ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు పోటీపడి విద్యార్థులను బోధన చేపట్టి తీర్చిదిద్దుతున్నారు. అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఉపాధ్యాయులకు సహకరిస్తున్నారు. దీంతో బోధనలో వెనుకంజ వేయకుండా ఉత్తమ బోధన ఆటపాటలు సాంస్కతి కార్యక్రమాలు క్రీడలతో పాటు ఆంగ్ల బోధన తీసుకెళ్త తరగతిలో విద్యార్థులను మైమరిపించేలా అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేపట్టడంతో విద్యార్థుల సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఎంతైనా ఉంది. ఏదేమైనప్పటికిని ప్రైవేటుకు దీటుగా లింగంపేట్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో నడిపించడంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయ పనితీరును పలువురు అభినందిస్తున్నారు.

20వ సంవత్సరంలోకి శ్రీ భాషిత పాఠశాల

- అంతర్జాతీయ స్థాయిలో పోటీపడుతున్న విద్యార్థులు
- స్కూల్ చైర్మన్ పోపల్లి సుందర్

నవతెలంగాణ-ఆర్మూర్


విద్యార్థిని అభినందిస్తున్న చైర్మన్ సుందర్

పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాల విజయవంతంగా 19 విద్యా సంవత్సరాలు పూర్తి చేసుకుని 20 వ విద్యా సంవత్సరంలోకి అడుగుపెడుతున్నట్టు పాఠశాల చైర్మన్ పోలపల్లి సుందర్ నవతెలంగాణకు తెలిపారు. శ్రీ భాషిత పాఠశాల స్థాపించిన మొదటి సంవత్సరం, 2005 నుండే నిజామాబాద్ జిల్లాలోనే గొప్ప విద్యా సంస్థగా పేరుగాంచిందని, పాఠశాల స్థాపించినప్పటి నుంచి ఎన్నో విజయాలతో ముందుకు దూసుకువెళ్తున్నట్టు తెలిపారు. యూఎస్ఏ లోని నాసా కు కు నలుగురు విద్యార్థులు అమెరికా వెళ్లడానికి వీసా అర్హత సాధించారని, అంతేకాకుండా అబాకస్‌లో అంతర్జాతీయ స్థాయిలో దుబాయ్ వెళ్లిన మహీన్ ఫాతిమా, సూపర్ ఛాంపియన్ గా మొదటి టైటిల్ గెలుచుకుని, అప్పటి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై సౌందర్య రాజన్ చేతుల మీదుగా సన్మానం పొందినట్టు తెలిపారు.

అంతేకాకుండా సైన్స్ కాంగ్రెస్‌లో, ఇన్‌స్పైర్ అవార్డ్సులో, రాష్ట్రీయ, జాతీయ స్థాయికి పోటీలకు ఎంపిక అయినట్టు తెలిపారు. ఇలా ఎన్నో అవార్డులతో పాటు, నాణ్యమైన విద్యను అందించడంలో కూడా ఎంతో గొప్ప పేరు, ప్రతిష్టలు సంపాదించుకున్నట్టు తెలిపారు. పాఠశాల అభివద్ధికి సహకరిస్తున్న, కషి చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సిబ్బందికి పాఠశాల చైర్మన్, పోలపల్లి సుందర్ కతజ్ఞతలు తెలిపారు.

సాంకేతిక విద్యతో ఉపాధి అవకాశాలు మెండు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్య వ్యవస్థలో విద్యార్థులు నేర్చుకోవడంతోపాటు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుటకై విద్యార్థి దశలోనే పదవ తరగతి పూర్తయిన తర్వాత పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్ష రాసి పాలిటెక్నిక్ విద్యను అభ్యసించేవారి సంఖ్య పెరుగుతూ వస్తుంది. సాంకేతిక విద్యతో అనేక ఉపాధి అవకాశాలు ఉండటంతో ఇటు వైపు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం దృష్టిసారిస్తున్నారు.

పాలిటెక్నిక్ విద్య లో మన నిజామబాద్ జిల్లాలో, జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, మహిళా పాలిటెక్నిక్ కళాశాల, నందిపేట్, కోటగిరి, నవీపేట్ ప్రాంతాలలో పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్నాయి. పాలిటెక్నిక్ కళాశాల అడ్మిషన్ పొందేందుకు పాలీసెట్ ఎంట్రన్స్ పరీక్ష రాసి ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఇంజనీరింగ్ అభ్యసించ డానికి నిజామాబాద్ జిల్లాలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్, ఎలక్ట్రికల్ ఇంజనీర్, మెకానికల్ ఇంజనీర్, సివిల్ ఇంజనీర్, కంప్యూటర్ సైన్స్, ఎంబెడెడ్ సిస్టం కోర్సులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయి.

ముఖ్యంగా నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్ లో 120 సీట్లు, ఎలక్ట్రికల్ ఇంజనీర్లు 120 సీట్లు, మెకానికల్ ఇంజనీరింగ్ లో 120 సీట్లు, కంప్యూటర్ సైన్స్ లో 60 సీట్లు, సివిల్ ఇంజనీరింగ్ లో 60 సీట్లు ఉన్నాయి, మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీర్ 60 సీట్లు, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీర్ లో 60 సీట్లు, ఫార్మసీలో 60 సీట్లు ఉన్నాయి, నందిపేట్ పాలిటెక్నిక్ కళాశాల లో ఎలక్ట్రానిక్స్ ఇంజనీరు 60 సీట్లు, మెకానికల్ ఇంజనీర్ 60 సీట్లు, కోటగిరి పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ 60 సీట్లు, మెకానికల్ ఇంజనీర్ 60 సీట్లు, నందిపేట్ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఇంజనీర్ 60 సీట్లు సివిల్ ఇంజనీర్ 6 సీట్లు ఉన్నాయి, అంతే కాకుండా ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలో కూడా నిజామబాద్ జిల్లా లో ఉన్నాయి.



నిజామాబాద్ జిల్లాలో ఉన్న ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ లో ఇంజనీర్ చదివిన విద్యార్థులకు ఎలక్ట్రికల్ చదివిన వారికి జెన్కో, ట్రాన్స్కో, డిసిఎల్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ మెయింటెనెన్స్, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ టెక్నీషియన్‌గా ఉపాధి అవకాశాలు ఉంటాయి. ఎలక్ట్రానిక్స్ చదివిన వారికి ఆలిండియా రేడియో, దూరదర్శన్ కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్ లో ఉపాధి అవకాశాలు సేల్స్, సర్వీస్, ఉపాధి అవకాశాలు ఉంటాయి. మెకానికల్ ఇంజనీర్ లో పబ్లిక్ సెక్టర్ గవర్నమెంట్ ప్రైవేట్ లో ఉద్యోగ అవకాశాలతో పాటు, వర్క్ షాప్ లలో గ్యారేజ్ లో వాహనాల రిపేర్ చేయుటకు ఉపాధి అవకాశాలు ఉంటాయి. సివిల్ ఇంజనిరింగ్ చదువుకున్న వారికి ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, రోడ్లు, భవనాలు, రైల్వే ఉద్యోగ అవకాశాలతో పాటు సర్వే డ్రాయింగ్, వాటర్ సప్లై, గవర్నమెంట్ ప్రైవేట్ సెక్టార్లలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయి. కంప్యూటర్ సైన్స్ చదివిన విద్యార్థులకు కంప్యూటర్ మెయింటినెన్స్ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ వాటితో పాటు కంప్యూటర్ ట్రైనింగ్ స్వయం ఉపాధి సేల్స్ అండ్ సర్వీస్ లలో అవకాశాలు ఉంటాయి. ఎంబిడిడ్ సిస్టం చదివినవారికి ఎలక్ట్రానిక్స్ ఐసి సర్క్యూట్ మెయింటెనెన్స్ ఇండస్ట్రీస్లలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. ఇలా స్వయం ఉపాధి చేసుకోవటకై ఉద్యోగ అవకాశాలకు కూడా ఎనిమిది చేసిన వారికి అవకాశాలుంటాయని ఇంజనీరింగ్ నిపుణులు తెలిపారు.

ప్రయివేటుకు ధీటుగా బోర్గం(పి) ప్రభుత్వ పాఠశాల

- డిజిటల్ క్లాసులు, సమయపాలన
- జిల్లాలోనే ఉత్తమ పాఠశాల బోర్గం(పి)
- రాష్ట్రంలో ఐదో స్థానం

నవతెలంగాణ-మోపాల్

నిజామాబాద్ జిల్లాలోనే ఉత్తమ పాఠశాలగా బోర్గం(పి) జిల్లా పరిషత్ పాఠశాల నిలిచింది. ఈ పాఠశాల మరో ప్రత్యేకత ఏమిటంటే రాష్ట్రంలోను ఐదవ స్థానంలో ఉంది. ఈ పాఠశాలలో చదువుకోవడం కోసం పోటీ తత్వం ఉంటుందంటే అర్థం చేసుకోవాలి. ఈ పాఠశాలలో చదువుతోపాటు క్రమశిక్షణ, ఆటపాటలతో విద్యార్థినీ విద్యార్థులు ముందుంటారు. నిజామాబాద్ జిల్లాకేంద్రానికి అతి సమీపంలో బోర్గం జిల్లా పరిషత్ పాఠశాల ఉంది. ఈ పాఠశాల ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఇక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలమైన తరగతి గదులు సరైన విద్యాబోధన ఉంటుంది. ప్రభుత్వం నుంచి మధ్యాహ్న భోజన పథకం కూడా చాలా నాణ్యతతో ఉంటుంది. ఈ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా సొసైటీలో మంచి గుర్తింపు ఉంటుంది. ఈ పాఠశాలలకు సమీపంలో అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నా కూడా చాలామంది ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ధనవంతుల పిల్లల్ని కూడా ఈ పాఠశాలలో చదివిస్తున్నారు అంటే ఈ పాఠశాల ఎంత ప్రత్యేకతో అర్థం చేసుకోవాలి. ఈ పాఠశాలలో మొత్తం బాల బాలికలు కలిపి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు 941 విద్యార్థిని విద్యార్థులున్నారు



బోర్గం (పి) పాఠశాల



డిజిటల్ తరగతిగది

పది ఫలితాల్లోనూ 90శాతం ఉత్తీర్ణత

మొన్న విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో దాదాపు 90శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే 10/10 ఒకరికి, 9.8 ముగ్గురికి, అలాగే 9.5 ముగ్గురు విద్యార్థులకు జీపీఏ వచ్చింది. ఈ స్కూల్లో ఇంకా రెట్టింపు ఉత్సాహంతో విద్యార్థులు చేరుతున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా డిజిటల్ క్లాసులను కూడా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఈ పాఠశాలలో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు కూడా సరైన సమయంలో పాఠశాలకు వస్తారు. సమయపాలన పాటించడంలో ఈ పాఠశాల తర్వాతే ఇంకా ఎక్కడైనా, ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కింద 22 లక్షలతో పాఠశాల మరమ్మతులు కూడా చేయించారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో కూడా ఆటల్లో ముందున్నారు. ఈ పాఠశాలలో 24 మంది రెగ్యులర్ ఫ్యాకల్టీ, పదిమంది డిప్యూటేషన్‌పైన ఉన్నారు. మొత్తం 34 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. కాకపోతే కొంతవరకు ఈ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత మాత్రం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం గానీ జిల్లా యంత్రాంగం కానీ, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి పదిమంది ఉపాధ్యాయులను ఈ పాఠశాలకు కేటాయిస్తే విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో సంతోషిస్తారు. ఇంతకుముందు చదివిన ఇక్కడ విద్యార్థులు చాలా మంది ఉన్నత స్థాయిలో ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో కానీ గ్రూప్ వన్ లాంటి క్యాడర్ పోస్టుల్లో కూడా ఉన్నారు.

ప్రస్తుతం ఈ పాఠశాలలో ఉత్తీర్ణతతోపాటు అన్ని రకాలుగా ముందు స్థాయిలో ఉందంటే ప్రత్యేకంగా ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. శంకర్ కృషి ఎనలేనిది. ఇలా ప్రతి పాఠశాల పురోగతిని సాధించాలి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శంకర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలో లక్షలు వేల రూపాయలు ఖర్చుపెట్టకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివి చదివించాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ఉంటుందని ఆయన తెలిపారు.

అవార్డు అందుకున్న స్టైల్స్ పాఠశాల డైరెక్టర్



అవార్డు అందుకుంటున్న రఫీ గోహార్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని స్టైల్ పాఠశాల డైరెక్టర్ లయన్ మహమ్మద్ రఫీ గోహార్ ఎంజెఎఫ్ బెస్ట్ అవుట్ స్టాండింగ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ అవార్డు అందుకున్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320(డి) వైటల్ అవార్డ్స్ ఫంక్షన్ జిల్లా కేంద్రంలో అమృత గార్డెన్స్‌లో మంగళవారం నిర్వహించారు. ఇందులో హైదరాబాద్, మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి, సిద్దిపేట్, నిర్మల్, అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుంచి లయన్ సభ్యులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా లయన్ వీ.లక్ష్మి డిస్ట్రిక్ గవర్నర్, వైస్ డిస్ట్రిక్ గవర్నర్ నాగేషప్ప, లయన్ అమర్నాథ్ రావు, మాజీ గవర్నర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ సేవా కార్యక్రమాలు చేసిన వారికి గుర్తింపుగా అవార్డులు అందజేశారు. ఇందులో లయన్ మహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌహర్ ఎంజెఎఫ్ లైన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురంకు చెందడం ద్వారా లైన్స్ సభ్యులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అవార్డ్స్ తో పాటు గవర్నర్ అప్రిసేషన్ మెడల్ కూడా ఇవ్వడం జరిగిందని లైన్ మొహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌహర్ తెలిపారు.

విద్యార్థులకు సామాజిక విలువల నేర్పించాలి



ఇస్రో చైర్మన్ సోమనాథ్ ద్వారా ప్రశంసాపత్రం అందుకుంటున్న జీనియస్ గంగారెడ్డి

జీనియస్ కరస్పాండెంట్ కలాం గంగారెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

విద్యార్థులకు సామాజిక విలువల నేర్పించాలని జీనియస్ కరస్పాండెంట్ జీనియస్ కలాం గంగారెడ్డి అన్నారు. మండలంలోని ధర్మారంలో జీనియస్ పాఠశాల 36సంవత్సరాలనుండి నిర్వహించారు. తమ పాఠశాలలో విద్యార్థులకు సామాజిక విలువలు, గుణపాఠాలు, రేపటిలక్ష్యంకోసం ఐదు ప్రధాన అంశాలను నేర్పిస్తున్నామని అన్నారు. విలువలతో కూడుకున్న విద్య, సంపూర్ణమైన ఆరోగ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, ప్రపంచ పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ సామాజిక బాధ్యత అనేది పిల్లలకు చిన్నప్పటినుండి మోరల్‌గా అవసరం అని తెలిపారు. దానితోపాటు ప్రభుత్వ ఆస్తులను సామాజిక బాధ్యతగా కాపాడుకోవాలని, వాస్తవాలు రాబడుతూ అవినీతి అక్రమాలను అరికడదాం. అని అంటున్నారు. ఇటువంటి కార్యక్రమాలవల్ల అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం ద్వారా నాలుగుసార్లు ప్రశంసలు అందుకున్నారు. మా జీనియస్ స్కూల్లో ఎల్‌కేజీ విద్యార్థులనుండి వారి ఆధార్ నెంబర్, అడ్మిషన్ నెంబర్ వంటివి గుర్తుండేలా నేర్పిస్తాం. మోరల్ వ్యాల్యూస్, ఎథిక్స్, పెద్దలను గౌరవించడం, సమయం విలువ నేర్పించడం మాప్రత్యేకత అని స్కూల్ కరస్పాండెంట్ తెలిపారు.



అద్భుత ఫలితాలకు చిరునామా
జెంటిల్ కిడ్స్ ప్లే స్కూల్స్

- నవోదయ, మోడల్ పాఠశాలలకు కోచింగ్

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యార్థులకు చదువుతోపాటు శారీరక మానసిక ఉల్లాసాన్ని అందించేందుకు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో తీర్చి దిద్దుతున్నామని పట్టణంలోని జెంటిల్ కిడ్స్ ప్లేస్కూల్ డైరెక్టర్, కరస్పాండెంట్ గుజరాతి ప్రకాష్ తెలిపారు. ఐఐటి, జేఈఈ ఫౌండేషన్ అందిస్తూ ఐదవ తరగతి విద్యార్థులకు నవోదయ, మోడల్ పాఠశాలలకు కోచింగ్ సైతం ఇస్తున్నట్టు చెప్పారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థి హర్షిత్ విశ్వం ఎడ్యుకేట్ అబాకస్ వారు నిర్వహించిన నేషనల్ లెవెల్ పోటీలకు ఎంపికైనట్టు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తున్నట్టు తెలిపారు. పట్టణంలోని యోగేశ్వర కాలనీతో పాటు, పెద్ద బజార్ జండాగల్లిలో సైతం జెంటిల్ కిడ్స్ ప్లే స్కూల్‌తో విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారు.



సిబీఎస్‌సి బోధన సైతం..

మా పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు సిబీఎస్‌సి బోధనతో పాటు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

గుజరాతి ప్రకాష్, జెంటిల్ కిడ్స్ ప్లే స్కూల్. డైరెక్టర్, ఆర్మూర్.

క్రమశిక్షణకు మారుపేరు శ్రీ విద్యానికేతన్

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ మున్నూరు కాపు సంఘం పిఏసిఎస్ సొసైటీ రోడ్డు యందు గల శ్రీ విద్యానికేతన్ పాఠశాల క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచింది. గత కొద్ది సంవత్సరాల నుండి పలువురు చిన్నారులు మోడల్ పాఠశాలలకు ఎంపిక అయ్యారు. చదువుతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నారు. కంప్యూటర్ క్లాసులను సైతం నిర్వహిస్తున్నారు.

ప్రత్యేక శిక్షణ..

నాలుగు ఐదు తరగతుల వారికి గురుకుల రెసిడెన్షియల్ మోడల్ స్కూల్ లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం.

మహేష్ లక్ష్మీ ప్రియ, శ్రీ విద్యానికేతన్ డైరెక్టర్ పెర్కిట్



విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు 2024 - 25 విద్యాసంవత్సరం హార్థిక శుభాకాంక్షలు

SANDEEPANI DEGREE COLLEGE

(Affiliated to T.U.)

College Code : 5026

Srinivasa Nagar Colony, Kamareddy. Cell : 9246813855, 7032998309, 9440575338



తెలంగాణ యూనివర్సిటీ ప్రకటించిన సెమిస్టర్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన సాందీపని ఆణిముత్యాలు...

SEMESTER - 2, 4 & 6 | SEMESTER - 1, 3 & 5



M. Bhanu Rekha	K. Kavya	T. Shravya	M. Bhanu Rekha	P. Aishwarya
220550264661034	210550264661022	200550264405220	220550264661034	210550264681074
B.Sc. (MStDs)	B.Sc. (MStDs)	B.Com. (CA)	B.Sc. (MStDs)	B.Sc. (MPC)
10/10 SGPA	10/10 SGPA	10/10 SGPA	10/10 SGPA	9.84/10 SGPA

COURSES

- B.Sc. : MStDs, MPCs, MStCs, MCCs, MPC, BZC, NZC (E/M)
- B.Com : Computer Applications (E/M) & Business Analytics (E/M)
- B.A. : HEP (EM & TM), HPT (T/M)
- B.B.A. : Bachelor of Business Administration (EM)

Proposed Courses : B.A. (Honours (Economics)), B.Com. (Honours) - 4 Years.
B.Sc. Physical Science (Honours (Computer Science)) - 4 Years.
B.Sc. Life Science (Agriculture) - 3 Years.

ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు...

ఆర్మూర్ ప్రజాలకు
ఉపాధ్యాయులకు
అధికారులకు
నాయకులకు మిత్రులకు
మరియు శ్రేయోభిలాషులకు
విద్యార్థిని విద్యార్థులకు
మరియు తల్లిదండ్రులకు హార్థిక
శుభాకాంక్షలు

మీ శ్రేయోభిలాషి..
మం॥ ఆర్మూర్, జిల్లా॥ నిజామాబాద్.

కామారెడ్డి జిల్లా ప్రజలకు, ఉపాధ్యాయులకు,
విద్యార్థులకు, విద్యార్థుల తల్లి దండ్రులకు, ప్రజా ప్రతినిధులకు,
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు...

2024-25 విద్యా సంవత్సర శుభాకాంక్షలు


మీ శ్రేయోభిలాషి.. కామారెడ్డి

విద్య మా హక్కు

నిజామాబాద్ జిల్లా ప్రజాలకు
ఉపాధ్యాయులకు
అధికారులకు
నాయకులకు మిత్రులకు
మరియు శ్రేయోభిలాషులకు
విద్యార్థిని విద్యార్థులకు
మరియు తల్లిదండ్రులకు హార్థిక
శుభాకాంక్షలు

మీ శ్రేయోభిలాషి..
మం॥ ఎడపల్లి, జిల్లా॥ నిజామాబాద్.

జయ జయ శంకర ! హర హర శంకర !



నారాయణం పద్మ భువం వసిష్ట శక్తిం చ
తత్పుత్ర పరాశరం చ వ్యాసం సుకం
గౌడపాదమ్ మహాంతం గోవింద్ర
యోగీంద్ర మతాస్య శిష్యం..

విద్యార్థిని , విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు హార్థిక శుభాకాంక్షలు

జిల్లా ప్రజాలకు ఉపాధ్యాయులకు,
విద్యార్థిని విద్యార్థులకు, అధికారులకు,
నాయకులకు, మిత్రులకు, తల్లిదండ్రులకు,
శ్రేయోభిలాషులకు
హార్థిక శుభాకాంక్షలు

మీ శ్రేయోభిలాషి..
మం॥ ఎడపల్లి, జిల్లా॥ నిజామాబాద్..

నూతన విద్యా సంవత్సర హార్థిక శుభాకాంక్షలు

నిజామాబాద్ జిల్లా ప్రజలకు, ఉపాధ్యాయులకు,
విద్యార్థులకు, విద్యార్థుల తల్లి దండ్రులకు, ప్రజా ప్రతినిధులకు,
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు...

2024-25 విద్యా సంవత్సర శుభాకాంక్షలు

మీ శ్రేయోభిలాషి.. బోధన్

అమ్మ ఒడిలా.. ప్రభుత్వ బడి

- ప్రభుత్వ స్కూళ్ల ఆధునీకీకరణ
- బలోపేతమే లక్ష్యంగా సౌకర్యాలు, సదుపాయాలు కల్పన
- గతంలో మన ఊరు మన బడి పేరిట పనులు
- తాజాగా అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో అన్ని హంగులు

నవతెలంగాణ-నిజాంసాగర్

ప్రత్యేక రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. గత ప్రభుత్వం హయాంలో మన ఊరు మన బడి పేరిట పలు స్కూళ్లను ఎంచుకొని కార్పోరేట్ హంగులతో తీర్చిదిద్దారు. కాగా తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లల్లో సౌకర్యాలు, సదుపాయాలు కల్పించేందుకు పెద్దపీట వేసింది. దీంట్లో భాగంగా మేజర్, మైనర్ మరమ్మతులతో పాటు తాగునీటి సదుపాయం కల్పించడం, మరుగుదొడ్లు నిర్మించి నీటి వసతి కల్పించడంతో పాటు విద్యుద్దీకరణ పనులు చేపట్టారు. వేసవి సెలవుల్లో పనులు చేపట్టారు. స్కూళ్లు పున:ప్రారంభించేలోగా పనులు చేపట్టాలని లక్ష్యంగా పనులు చేపట్టడంతో మొత్తంగా కొనసాగుతున్నాయి.

ప్రభుత్వ పాఠశాల అంటేనే సౌకర్యాలు ఉండవనే అభిప్రాయం చాలామందిలో ఉంటుంది. ఈ పద్ధతి మార్చేందుకు ప్రభుత్వాలు వివిధ రకాల పేర్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాయి. గత ప్రభుత్వం మన ఊరు మనబడి పేరిట ప్రభుత్వ పాఠశాలలో 12 రకాల సౌకర్యాలు కల్పించా లని నిర్ణయించింది. ఇందుకు మండలంలో తొలి విడత 25శాతం పాఠశాలలను ఎంపిక చేశారు. నాలుగేళ్లలో అన్ని బడులలోను సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని భావించింది. తొలి విడత ఎంపికైన బడుల్లో కొన్ని చోట్ల పనులు పూర్తికాగా.. పలుచోట్ల వివిధ కారణాలతో నిలిచిపోయాయి. కాగా తాజాగా ప్రభుత్వం మారడంతో రాష్ట్రంలో కొత్త సర్కారు కొలువు తీరడంతో సర్కార్ బడులపై దృష్టిసారించింది. అమ్మ ఆదర్శ పాఠశాల పేరిట బడులను ఆధునికరించి వివిధ రకాల సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించింది.

ప్రతిస్కూల్‌కు 2 లక్షల నిధులు వెచ్చించనుంది. దీంట్లో భాగంగా ముందస్తుగా 25 శాతం ముందస్తుగా విడుదల చేసింది. ప్రభుత్వం ప్రస్తుతం ఆయ పాఠశాలలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో కూడిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేసింది. ఈ సంఘాల్లో ఒకరిని కమిటీ చైర్మన్‌గా ఆయా


విద్యుత్ కనెక్షన్ ఇచ్చేలా చేపట్టిన పనులు (ఫైల్)

పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్‌గా వ్యవహరి స్తున్నారు. వీరి పేరిట జాయింట్ అకౌంట్ తెరిచి నిధులు జామ చేయను న్నారు. తాజాగా చేపట్టనున్న పనులను ఈ కమిటీల ద్వారానే నిర్వహించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. మండలంలో మొత్తం 46 పాఠశాలలు ఉండగా 44 పాఠశాలలకు పనులు చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు.

ప్రస్తుతం తాగునీరు, మేజర్ మైనర్ రిపేర్లు, టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులతో పాటు ప్రత్యేకంగా టాయిలెట్స్ ఇలా వివిధ రకాల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చారు. గతంలో చేపట్టిన పనులను సంబంధించి బిల్లులు సకాలంలో రాక తీవ్ర జాప్యం, పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడం మూలంగా పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. తాజాగా ప్రభుత్వం ఇలాంటి సమస్యను గుర్తించి ఎప్పటికప్పుడు బిల్లులు సకాలంలో అందజేయడం ఆయా శాఖల అధికారులతో పాటు ఉన్నతాధికారులు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టేలా ఆదేశించింది. పనులు అలా సాగితేనే ప్రభుత్వం విధించిన గడువు జూన్ 10 తేదీలోపు పనులు పూర్తి అవుతాయి అనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

నిజాంసాగర్ మండలంలోని రెండు స్కూళ్లల్లో కొనసాగుతున్న పనులను నవతెలంగాణ స్వయంగా పరిశీలించింది.

నిజాంసాగర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో తరగతి గదుల్లో ఫ్లోరింగ్ సరిగా లేకపోవడంతో టైల్స్ వేశారు. అదే విధంగా మేజర్, మైనర్ రిపేర్‌లు చేపడుతున్నారు. అదే విధంగా నర్వలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. విద్యుద్దీకరణ పనులు చేపట్టారు.

వేగంగా పనులు చేపట్టాం

ఏఈ పంచాయతీ రాజ్ శాఖ అధికారి సురేష్ నిజాంసాగర్

జిల్లా పాలన అధికారి ఆదేశాల మేరకు మండలంలోని సర్కార్ బడుల్లో వివిధ రకాల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటికే పనులు ప్రారంభమై వేగవంతంగా జరుగుతున్నాయి. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో నిర్దేశిత గడువులోపు పనులు పూర్తిచేసి విద్యార్థులకు మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకొస్తాం. కొన్ని గ్రామాలలో వర్కర్లు దొరకకపోవడం వల్ల కొంచెం ఆలస్యం అయ్యింది. కానీ ఆ గ్రామాలలోనీ అధికారులతో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేశాం.



సాంకేతిక విద్యతో ఉద్యోగం, ఉపాధి

- స్వయం ఉపాధికి అవకాశాలు
- అందుబాటులో ఐటీఐ కోర్సులు
- జిల్లాలో ఐదుచోట్ల ఐటీఐలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు అకాడమిక్ విద్యనే కాకుండా టెక్నికల్ విద్యను కూడా నేర్చుకునేందుకు ప్రభుత్వం ఎన్నో టెక్నికల్ విద్యలను అందుబాటులోకి తెచ్చింది. నిజామబాద్ జిల్లాలోఉన్న ప్రభుత్వ ఐటిఐ (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్) నందు వివిధ రకాల కోర్సులు నేర్పిస్తున్నారు. ఈ కోర్సులు ఆధారంగానే విద్యార్థులు చిన్న వయసులోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ కోటిరెడ్డి అన్నారు.

నిజామాబాద్ జిల్లాలో 5 ప్రభుత్వం, 3 ప్రైవేటు ఐటిఐలు ఉన్నాయి, నిజామాబాద్ ప్రభుత్వ ఐటిఐలో 536 సీట్లు అందులో పిట్టర్, టర్నర్, మిషినిస్ట్, స్టెనోగ్రాఫర్, వెల్డర్, డ్రాఫ్స్ మెన్ సివిల్, కటింగ్ మిషన్, వివిధ రకాల కోర్సులు ఉన్నాయి. ఐటిఐలో రెండు సంవత్సరాల కోర్సులు పిట్టర్ లో 80 సిట్లు, టర్నర్‌లో 80 సీట్లు, ఎలక్ట్రిషన్ లో 60 సీట్లు, మెకానికల్ లో 48 సిట్లు, మిషినిస్ట్‌లో 40 సిట్లు, డ్రాఫ్స్ మెన్ సివిల్ లో 48 సీట్లు, డ్రాఫ్స్ మెన్ మెకానికల్‌లో 48 సీట్లు ఉన్నాయి. ఒక సంవత్సరం కోర్సులలో మెకానికల్ డిజిల్‌లో 24 సీట్లు, వెల్డర్ కోర్సులో 40 సీట్లు, స్టెనోగ్రాఫర్ కోర్సులో 48 సీట్లు, కటింగ్ సివింగ్ టెక్నీషియన్లు 20 సీట్లు ఉన్నాయి,

బాలికలు ఐటిఐలో డ్రాఫ్స్ మెన్ సివిల్ లో 24 సిట్లు, కంప్యూటర్ ఆపరేటర్ లో 72 సీట్లు, డ్రాఫ్స్ మేకర్ లో 60 సీట్లు, స్టెనోగ్రాఫర్లో 48 సీట్లు, మెకానికల్ డిజిల్‌లో 48 సీట్లు, సోలార్ టెక్నీషియన్ 40 సీట్లు, ఎలక్ట్రికల్ లో 20 సీట్లు, ఎలక్ట్రానిక్ మెకానిక్ లలో 24 సీట్లు ఉన్నాయి.

బోధన్ ప్రభుత్వ ఐటిఐలో ఎలక్ట్రికల్ లో 20 సీట్లు, కంప్యూటర్ ఆపరేటర్‌లో 48 సీట్లు, మెకానికల్ డీజిల్ 48 సీట్లు, మోటర్ మెకానికల్ వెహికల్ 24 సీట్లు కలవు.

కమ్మర్‌పల్లి ప్రభుత్వ ఐటిఐ లో కంప్యూటర్ ఆపరేటర్స్ 48 సీట్లు, డ్రాఫ్స్ మాన్ మేకింగ్ 40 సీట్లు, మెకానికల్ డీజిల్ 48 సీట్లు, వెల్డర్ 40 సీట్లు, ఎలక్ట్రానిక్ 20 సీట్లు, పిట్టర్ 20 సీట్లు, డ్రాఫ్స్మెంట్ సివిల్స్ 26 సీట్లు ఉన్నాయి.

భీమ్‌గల్ ప్రభుత్వ ఐటిఐలో ఎలక్ట్రానిక్ 40 సీట్లు, వెల్డర్ 40 సీట్లు, పిట్టర్ 40 సీట్లు, కంప్యూటర్ ఆపరేటర్స్ 48 సీట్లు ఉన్నాయి.

నిజామాబాద్ జిల్లాలో మూడు ప్రైవేటు ఐటిఐ కళాశాలు ఉన్నాయి, అందులో ఎలక్ట్రికల్ టెక్నీషియన్ 300 సీట్లు, డీజిల్ మెకానికల్ 168 సీట్లు, కంప్యూటర్ ఆపరేటర్ 24 సీట్లు, పిట్టర్ 20 సీట్లు ఉన్నాయి.

అంతేకాకుండా ప్రైవేటు ఐటిఐ కళాశాలలో విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకోవడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి పొందవచ్చునని సాంకేతిక విద్యతో ఎప్పుడు అవకాశాలు ఎప్పుడు ఉంటాయని వివరించారు.



సీడ్‌బాల్స్ తయారుచేసిన విద్యార్థులు

రాష్ట్రస్థాయిలో మగ్గిడి విద్యార్థుల ప్రతిభ

- మగ్గిడి సోదరులు ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులే
- పర్యావరణ పరిరక్షణలో మంతిని విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధించగలమని నిరూపించారు మండలంలోని మగ్గిడి గ్రామానికి చెందిన సోదరులు. ఇదే మండలంలోని మంతిని గ్రామ విద్యార్థులు చిన్ననాటి నుండి అత్యంత ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు.

మగ్గిడి గ్రామానికి చెందిన నర్సయ్య సుశీల దంపతులు కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేసుకుంటూ తమ కుమారులను ప్రయోజకులుగా చూడాలని కష్టపడి చదివించారు. తల్లిదండ్రుల కష్టాన్ని చూసి చలించిన కుమారులు ముగ్గురు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగారు. జక్రాన్ పల్లి మండలంలోని కొలిప్యాక్ ఉన్నత పాఠశాలలో సుంకరి గంగాధర్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు .వీరి సోదరులు గురుకుల పాఠశాలలో సురేష్, డిచ్‌పల్లి బెటాలియన్ యందు మరో సోదరుడు ఆర్ఎస్ ఎస్ఐగా నరేష్ విధులు నిర్వహిస్తున్నారు. వీరి మేనమామ బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య. తల్లిదండ్రుల కష్టానికి తగిన ఫలితం సాధించి నేటి యువతకు స్ఫూర్తి దాయకంగా నిలిచారు.

పర్యావరణ పరిరక్షణలో జడ్పీహెచ్ఎస్ మంతిని విద్యార్థులు..

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మండలంలోని మంతిని ఉన్నత పాఠశాల విద్యార్థులు దుర్గ, దేవిశ్రీ, చందన, శ్రీవిద్య, లక్ష, వైష్ణవి వేసవి కాలంలో 4వేల విత్తన బంతులను (సీడ్ బాల్స్) తయారు చేసి ఆదర్శంగా నిలిచారు. ఎర్రమట్టి, ఆవుపేడ, ఆవు మూత్రం, నీళ్లు, బూడిద, బొగ్గు పొడిని వాడుకొని స్థానికంగా వేసవి కాలంలో దొరికే సపోటా, వేప, సీతాఫలం, టేకు, జామ, కానుగ గుల్మోరా, ముర్రి పండ్లు వంటి విత్తనాలను సేకరించి నాలుగు వేల సీడ్ బాల్స్‌ను వారం రోజుల్లో తయారు చేశారు.

వర్షాకాలం ఆరంభంలో..

ఈ విత్తన బంతులను వర్షాకాలం ఆరంభంలో గ్రామాల్లోని రహదారుల పక్కన ఖాళీ ప్రాంతాల్లో అడవుల్లో, బంజరు భూముల్లో విసిరి వేయడం వల్ల అవి మొక్కలుగా మొలకెత్తుతున్నాయి. మొదటి దశలో భాగంగా ఇటీవల 1500విత్తన బంతులను పడకల్, కేసుపల్లి మంతిని పరిసర ప్రాంతాలలో విసిరి వేశారు. ఈ విత్తన బంతుల వల్ల అటవీ సంపద పెరిగి వేసవి ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గిపోతాయి. అలాగే వాతావరణ కాలుష్యం కూడా తగ్గిపోతుంది. ఈ ప్రాజెక్టుకు గైడ్ టీచరుగా జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మల్లేష్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్యామల బాయి, ఉపాధ్యాయ బృందం సహకారంతో ఈ ప్రాజెక్టును విజయవంతం చేయడం పలువురికి ఆదర్శంగా నిలిచారు. చదువుతోపాటు నృత్యం, గానం, కవిత్వం, నటన తదితర కళల్లో ప్రతిభ చూపడం ఈ పాఠశాల విద్యార్థులకే చెల్లుతుంది.



ప్రభుత్వ ఉద్యోగులైన సోదరులు

అత్యుత్తమ విద్యే ధ్యేయం

- విద్యా సంస్థ వాణి హైస్కూల్ కరస్పాండెంట్ యండి నబీ



నవతెలంగాణ-డిచ్‌పల్లి

కంటికి కనురెప్ప ఎంత అవసరమో, విద్యార్థికి చదువు అంతే అవసరమని, ఆ కనురెప్ప మేమవుతాం, ఆ చదువును మీకు మేమందిస్తామని, అత్యుత్తమ విద్యే ధ్యేయంగా విద్యా వాణి హైస్కూల్ ముందుంటుందని వాణి హైస్కూల్ కరస్పాండెంట్ యండి నబీ అన్నారు. నవతెలంగాణకు ప్రత్యేకంగా మాట్లాడుతూ.. 2003లో వాణి హైస్కూల్ స్థాపించడం జరిగిందని, నేటి వరకు పదవతరగతి ఫలితాల్లో 100శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. 2024లో 35మంది విద్యార్థులకు గాను 90శాతం ఫలితాలు సాధించామని చెప్పారు. ఈ సంతోషిని 9.3, సల్మా ఈఫాల్ 9.2, అభినయ 9.2, ధీరజ్ 9.2, కె తేజ 9, జిపిఎస్ సాధించారన్నారు. 26గురు విద్యార్థులు 9 జీపీఏ సాధించారని కరస్పాండెంట్ మహమ్మద్ నబీ వివరించారు. నిరంతర కార్యసాధన నిరూపమాన విజ్ఞాన సముపార్జన, అంకితభావం విద్యార్థులను ఉత్తేజితలను చేసి విద్యాబోధన అందించడమే ప్రత్యేకత. విద్యార్థులు ఖచ్చితంగా భావించే ఇంగ్లీష్ భాషను సులభంగా బోధించడం స్థాయిని బట్టి ఆయా విద్యార్థులు పోటీల్లో పాల్గొనేటట్టు చేసి క్రీడల్లో పాల్గొనేలా అవగాహన కల్పిస్తాం. ప్లేవే మెథడ్‌లో విద్యాబోధన చేస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

సులభంగా మాట్లాడటానికి స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల నిర్వహణ ఉంటుంది. మండల స్థాయిలో ఖోఖో, వాలిబాల్, కబడ్డి, మార్చ్ ఫాస్ట్‌లో బహుమతులు సాధించిన ఏకైక పాఠశాలగా వాణిహైస్కూల్ నిలిచిందన్నారు. జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాఠశాల నుండి విద్యార్థులు ఎంపికై య్యారు. చిన్నారులను వాణి హైస్కూల్లో చేర్పించి వారి భవితకు బంగారు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.

ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న నలంద పాఠశాల



నవతెలంగాణ-ఆర్మూర్

వెనుకబడిన విద్యార్థులను ప్రతిభావంతులుగాతీర్చిదిద్దడంతో విశేష కృషి చేస్తున్నారు నలంద పాఠశాల యాజమాన్యం. పట్టణంలోని మామిడిపల్లి యందు గల నలంద పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయికి ఎదిగారు. ఈ అబ్యాస్ అకాడమీ హైదరాబాద్ వారు విద్యార్థుల ప్రతిభను పెంచడానికి నిర్వహించిన ఐఐటి ఒలంపియాడ్ కాంపిటీటివ్ పరీక్షల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం విశేషం. 20వ వార్షికోత్సవం సందర్భంగా జబర్దస్త్ టీంతో సందడి చేశారు. యోగ, మెడిటేషన్, హాస్టల్ వసతితో సకల సౌకర్యాలతో నలంద పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారు.

ఉత్తమ విద్యను అందిస్తూ...



మా పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయికి ఎదిగారు. ముందు ముందు విద్యార్థుల పురోగతికి కృషి చేస్తాం.

లక్కారం రాజేంద్రప్రసాద్, కరస్పాండెంట్ నలంద పాఠశాల, మామిడిపల్లి

స్కిల్ డెవలప్మెంట్‌పై ప్రత్యేక దృష్టి



నేడు విద్యార్థులకు ముఖ్యంగా చదవడం, రాయడం చాలా అవసరం. ప్రస్తుత కాంపిటేషన్ యుగంలో ప్రతి ఒక్క విద్యార్థికి స్కిల్ డెవలప్మెంట్ తప్పనిసరి. ఇందుకోసం మా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం.

లక్కారం సాగర్, నలంద పాఠశాల డైరెక్టర్

మహిళా సంఘాలకు ఉపాధి..
విద్యార్థులకు యూనిఫాంలు

● అటు నాణ్యత.. ఇటు గిట్టుబాటు ● జీవనోపాధి పొందుతున్న సభ్యులు



విద్యార్థుల దుస్తులు కుదుతున్న సభ్యులు



దుస్తులు కుట్టేందుకు క్లాత్ కటింగ్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఏకరూప దుస్తులు త్వరలో సిద్ధం కానున్నాయి. ప్రభుత్వం ఆ దుస్తులను కుట్టేందుకు మహిళా సంఘాలకు అప్పగించిన విషయం తెలిసిందే. దీంతో మహిళ సంఘాల సభ్యులు ఉపాధి పొందుతున్నారు.

మండల పరిధిలోని 69 పాఠశాలలో చదువుతున్న 4200 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ ఏడాది ప్రభుత్వం అందించే ఏకరూప దుస్తులను కేవలం 2 వారాల్లోనే 50శాతానికి పైగా మహిళ సంఘాల సభ్యులు కుట్టారు. అతి త్వరలోనే పూర్తిస్థాయిలో కుట్టి పాఠశాలలకు అందివ్వనున్నట్టు వారు చెబుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను కుట్టడానికి స్థానికంగా ఉండే ఐకెపి మహిళలకు ఇచ్చి వారికి జీవనోపాధి కల్పిస్తుంది. దీంతో ఎంతోమంది మహిళలు ఇంటి దగ్గరే ఉంటూ ఉపాధి పొందుతున్నారు. ఎల్లారెడ్డి మండలంలో మొత్తం 530 స్వయం సహాయక సంఘాలలో 5,571 మంది మహిళా సభ్యులు ఉన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను కుట్టడానికి ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వకుండా మహిళా సమైక్య సభ్యులకు ఇవ్వడం ఎంతో మంచి నిర్ణయమని మహిళా సమైక్య సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ ఒక జత డ్రెస్సు కుట్టినందుకు కేవలం రూ.70 చొప్పున చెల్లిస్తున్నారని.. అది ఒక్క జతకు రూ.150కి పెంచి చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి ఏడాది విద్యా సంవత్సరానికి ముందు జీవన ఉపాధి కల్పించి టైలరింగ్ చేసే మహిళలను ప్రోత్సహించాలని కోరుతున్నారు. సకాలంలో కుట్టి పాఠశాలలు ప్రారంభమయ్యేలోగా అందించడానికి తోడ్పడుతామని ఐకెపి మహిళలు స్పష్టం చేస్తున్నారు. విద్యార్థుల ఏకరూప దుస్తుల పంపిణీలో పరోక్షంగా తాము భాగస్వామి అయినందుకు ఎంతో సంతృప్తి కలుగుతుందని మహిళా సంఘాల సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

లైబ్రరీని సందర్శించిన సరోజనమ్మ



లైబ్రరీని సందర్శిస్తున్న సరోజనమ్మ

నవతెలంగాణ-బోధన్

ప్రముఖ సంఘం సేవకురాలు, రాష్ట్ర గవర్నర్‌చే అవార్డు పొందిన సరోజనమ్మ మంగళవారం సాలూర మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం (లైబ్రరీ)ని సందర్శించారు. లైబ్రరీలో పాఠకుల కోసం ఏయే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయో పరిశీలించారు. లైబ్రరీ నిర్వహణ, లైబ్రరీకి కావలసిన సౌకర్యాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. లైబ్రరీకి వచ్చే పాఠకుల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించడానికి సహకారం అందించాలని కమిటీ సభ్యులు కోరగా.. ఆమె సానుకూలంగా స్పందించారు. మరుగుదొడ్ల నిర్మాణానికి కావలసిన ప్రతిపాదన పంపితే చేయూతనందిస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సాలూరలో లైబ్రరీ ఏర్పాటు చేసిన సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఆమె వెంట లైబ్రరీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి లింబూరి లక్ష్మణ్, లైబ్రరీ శాశ్వత సభ్యులు సలహాదారులు సింగడి పాండు, కే.జీ గంగారాం, ఇల్లెపు గంగారాం, అద్దంకి ఉషన్ ఉన్నారు.

నేటి నుంచి బడులు పునఃప్రారంభం

నవతెలంగాణ-మద్నూర్

నేటి నుంచి బడులు పునఃప్రారంభం కానున్నాయి. నేడు బుధవారం నుంచి బడులు తెరుచుకోనున్నాయి. మద్నూర్ ఉమ్మడి మండలంలో 57 ప్రభుత్వ పాఠశాలలు, ఏడు ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండలంలో 12 ప్రాథమిక పాఠశాలలు, 5 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు, ఒకటి ఉన్నత పాఠశాలలున్నాయి.

మద్నూర్ మండలంలో 23 ప్రాథమిక పాఠశాలలు, 8 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు, మరో ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా ఏడు ప్రైవేట్ పాఠశాలలున్నాయి.

క్రమశిక్షణకు మారుపేరు.. వాసవిస్కూల్



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలో గత 35 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులకు విద్యను అందిస్తూ వారి జీవితాలకు బంగారు భవిష్యత్తును చేస్తుంది వాసవి పబ్లిక్ పాఠశాల. కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యావేత్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడి, నిరంతరం శ్రమ, పట్టుదల, కృషి విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దుతోంది. గత 35 సంవత్సరాలుగా మంచి ఉత్తీర్ణత శాతంతో, క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తూ కామారెడ్డి జిల్లాలో గుర్తింపు పొందింది. ఈ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సైతం సాధించారు. పాఠశాలలో విద్యాబోధనతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అనేక ఇతర కార్యక్రమాలు కూడా విద్యార్థులకు నేర్పిస్తున్నారు.

ముఖ్యంగా అబాకస్ విద్యను, పిల్లలకు సృజనాత్మకతను పెంపొందించే విధంగా ల్యాబ్ యాక్టివిటీస్, కంప్యూటర్ నాలెడ్జ్, డిజిటల్ క్లాసెస్ మొదలైనటువంటి వాటితో పాటు విద్యార్థుల్లో ఉన్న కళలను వెలికితీసే సాంస్కృతిక కార్యక్రమాల శిక్షణ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ బోధన కూడా పాఠశాలలో బోధిస్తున్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా.. అందులో ఇద్దరు విద్యార్థులు సహస్ర, శ్రీ వర్షిని 10 జీపీఏతో పాఠశాలలో ఉన్నతంగా నిలిచారు. ఏడుగురు విద్యార్థులు 9 జీపీఏపైన సాధించారు.

విద్యారంగంలో దూసుకుపోతున్న లయోలా

● ఉపాధ్యాయులే యాజమాన్యాలుగా కొనసాగుతున్న పాఠశాల



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యారంగంలో లయోలా పాఠశాల అత్యుత్తమ విజయాలతో దూసుకుపోతుంది. ఈ పాఠశాలను ఉపాధ్యాయ యజమానులుగా ఉంటూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందంజలో ఉంచేందుకు ప్రయత్నం చేస్తూ ఈ పాఠశాలను 2004లో ప్రారంభించారు. అప్పటినుండి ఇప్పటివరకు విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు క్రీడల్లో, సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా శిక్షణనిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ పాఠశాలలో డిజిటల్ కంప్యూటరైజ్డ్ తరగతి గదులు, యోగ, సంగీతంలో శిక్షణ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ఇందూర్ హైస్కూలు..
బంగారు భవిష్యత్తుకు బాటలు..

● ఉత్తమ విద్యా ప్రమాణాలతో విద్యాబోధన
● అటల్ టింకరింగ్ టెక్నాలజీని అందిస్తున్న ఇందూర్ హైస్కూల్
● రెసిడెన్షియల్ విద్యార్థులకు పౌష్టికాహారం, నాణ్యమైన విద్యాబోధన




నవతెలంగాణ-బోధన్

బోధన్ అంటేనే నేడు ఎడ్యుకేషన్ హబ్‌గా పేరుపొందింది. దూర ప్రాంతాలైన జిల్లాల నుంచి ఎందరో విద్యార్థులు బోధన్‌కు వచ్చి చదువుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. అలాంటి వారికి నాణ్యమైన విద్య, రెసిడెన్షియల్ విద్యార్థులకు సంపూర్ణ పౌష్టికాహారం అందిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుంది బోధన్ పట్టణం ఆచన్‌పల్లిలోని ఇందూర్ హైస్కూల్.

2002 జూన్‌లో ఈ పాఠశాలను నెలకొల్పారు కొడాలి కిశోర్ కుమార్. ఐటీ నిపుణులు చుక్క రామయ్య, అప్పటి విద్యాశాఖమంత్రి మండవ వెంకటేశ్వరరావు, నీటిపారుదలశాఖమంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి ఇందూర్ హైస్కూల్‌ను ప్రారంభించారు. విశాలమైన మైదానం, పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు క్రీడల్లో తర్ఫీదునిస్తారు. అలాగే విద్యార్థులకు వారి అభిరుచికి అనుగుణంగా కళాశాలలో శిక్షణనివ్వడం ఈ పాఠశాల ప్రత్యేకత.

ఎన్నోసార్లు రాష్ట్రస్థాయి ర్యాంకులు, జాతీయ స్థాయి అవార్డులను సాధించింది. గత సంవత్సరం ఈ పాఠశాల జాతీయస్థాయి బెస్ట్ అవార్డును సాధించినట్లు, ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ బ్రిలియన్స్ అవార్డును సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిశోర్ తెలిపారు. ఇందూర్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసిన నుంచి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించేలా శిక్షణనిస్తున్నట్లు పేర్కొన్నారు. విశేష అనుభవం గల ఉపాధ్యాయులతో విద్యాబోధన, నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని, దాంతో దేశ, విదేశాలలో అనేక రంగాలలో తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు స్థిరపడ్డారని కొడాలి కిషోర్ కుమార్ పేర్కొన్నారు. అలాగే ఎన్‌సీసీ తరపున దేశ రాజధాని ఢిల్లీలో రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించే పెరేడ్‌లో రెండుసార్లు పాల్గొన్నారని తెలిపారు. యజ్ఞశ్రీ, మోక్షజ్ఞ ఎన్.సీ.సీ శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు నేడు మిలటరీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలు సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే పాఠశాలలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం భారత్ స్కౌట్స్‌లతో ఏర్పాటు చేసిన విద్యార్థులు రెండుసార్లు నేషనల్ జంబూరీలో పాల్గొని అనేక అవార్డులను సాధించారన్నారు. జవహర్ సింగ్, మృదుల, విరించి అనే విద్యార్థులు వారిలోని ప్రతిభతో శ్రీహరి కోటలోని డాక్టర్ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్లో అగ్రగణ్యులైన శాస్త్రవేత్తలతో నిర్వహించిన వర్క్‌షాప్‌లో పాల్గొన్నట్టు వివరించారు.

రెండుసార్లు నేషనల్ సైన్స్ కాంగ్రెస్‌లో, నేషనల్ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొని జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతులను ఈ పాఠశాల విద్యార్థులు సాధించారు. మరి కొంతమంది విద్యార్థులు వారి అభివృద్ధికి అనుగుణంగా కరాటే, శాస్త్రీయ నృత్యం, క్రీడాంశాలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులను సొంతం చేసుకున్నారు. సహ పాఠ్యాంశాలలో కార్యక్రమాలను నిరంతరం బోధిస్తున్నారు. విద్యార్థులకు సమర్థవంతంగా శిక్షణ అందిస్తున్నారు. విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడానికి వ్యక్తిత్వ వికాస నిపుణుల చేత వర్క్‌షాప్‌లు చేపడుతున్నారు. సుశిక్షితులైన పీఈటీలచే క్రీడలలో నిరంతరం శిక్షణ అందించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి ఈ పాఠశాల విద్యార్థులు బహుమతులు పొందారు.



అలాగే ఎన్.సీ.సీ. భారత్ స్కౌట్స్ కార్యక్రమాల ద్వారా అనేక సమాజసేవ కార్యక్రమంలో ఈ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు కీలకం.. ఇంటర్

● పట్టుదలతో చదవాలి.. క్రమశిక్షణతో మెదలాలి ● మంచి స్నేహితులను ఎంచుకోవాలి
● తల్లిదండ్రుల కష్టం కండ్లముందు కదలాలి ● పాఠశాలకు, కళాశాలకు ఉన్న తేడాను గుర్తించాలి

నవతెలంగాణ-నిజామాబాద్

ఇంటర్ విద్య.. ప్రతి విద్యార్థి జీవితంలో చాలా కీలకమైనది. విద్యార్థులు పదోతరగతి దాకా ఒక నిర్బంధ వాతావరణంలో మెదులుతారు. ఎక్కువమంది ఊర్లోనే విద్యనభ్యసిస్తుంటారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఎక్కువగా ఉంటుంది. ఇంటర్ విద్య కోసం ఉన్న ఊరును విడిచి దాటాలి. మండల కేంద్రానికో సమీప పట్టణానికో వెళ్లాల్సి ఉంటుంది.. కొత్తగా స్వేచ్ఛగా వచ్చినట్లుగా అనిపిస్తుంది. నూతన స్నేహితులు పరిచయమవుతారు. సినిమాకు పోదామా... షికారుకెళ్దామా అనే వాళ్లుంటారు. కుదిరితే కప్పు కాఫీ వీలైతే నాలుగు మాటలనే నేస్తాలు కనిపిస్తారు. ఈ దశలో ఎంతో అప్రమత్తత అవసరం. మంచి స్నేహితులను ఎంచుకోవాలి. తప్పటడుగులు వేయొద్దు. పట్టుదలగా చదివి చక్కని భవిష్యత్తుకు పునాది వేసుకోవాలి. విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో నవతెలంగాణ ప్రత్యేక కథనం.



స్నేహితుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి

పదోతరగతి వరకు ఉన్న స్నేహితులంతా చిన్నప్పటి నుంచి ఒకే తరగతిలో చదువుకున్న వారే ఉంటారు. ఒకరి గురించి ఒకరికి బాగా తెలిసి ఉంటుంది. ఇంటరుకెళ్లే సరికి ఎక్కడెక్కడి నుంచో వచ్చిన విద్యార్థులుంటారు భిన్నమైన ఆలోచనలున్న వారు కనిపిస్తారు. ఆ దశలో మంచి స్నేహితులను ఎంచుకోవాలి. మంచి వ్యక్తిత్వం చుదువు మీద ఆసక్తి ఉన్న వారితో సన్నిహితంగా ఉంటే ఆ అలవాట్లు స్నేహితులకూ వస్తాయి. ఈ విషయంలో ఎవరికి వారు సమయ స్ఫూర్తిగా వ్యవహరించాలి. ఒక మంచి పుస్తకం చదివితే వచ్చే జ్ఞానాన్ని మిత్రుల నుంచి పొందామన్న అనుభూతి కలగాలి.

తల్లిదండ్రుల కష్టం కళ్లముందు కదలాలి

కళాశా లకు ఎందుకు వస్తున్నాం..? తల్లిదం డ్రులు చదివించే ందుకు పడుతున్న కష్టాన్ని ఒకరు చెప్పే అవసరాన్ని తెచ్చుకోవద్దు. ఎవరికి వారే తెలుసుకునే స్థాయిలో ఉండాలి. కచ్చితంగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని చేరుకునేందుకు ప్రణాళికతో ముందుకు పోవాలి. కళాశాలలోని ప్రతి సంబంధమూ పవిత్రంగా ఉండాలి. ఏ వయసులో ఏది ముఖ్యమో ఆలోచించాలి.

పరిమితులు దాటొద్దు

కళాశాలకు రాగానే రెక్కలొచ్చిన పక్షులుగా భావించొద్దు. చదువు మీద అసలైన శ్రద్ధ అప్పుడే అవసరమన్నది మరువద్దు. సినిమాలు, షికార్ల విషయంలో పరిమితులు దాటొద్దు. కళాశాల స్థాయికొచ్చే సరికే ద్విచక్రవాహనాలు నడపడం సహజమైంది. ఈ విషయంలో ఆలోచించాలి. వేగంతో అదుపు తప్పి తల్లిదండ్రులకు శోకాన్ని కలిగించొద్దు. చదువు, స్నేహం, క్రమశిక్షణ వంటి విషయాల్లో ప్రతి అడుగూ జాగ్రత్తగా వేయాలి.

పాఠశాలకు, కళాశాలకు ఉన్న తేడాను గుర్తించాలి...

పాఠశాల, కళాశాల దశకు ఉన్న తేడాను గుర్తించి మసలుకోవాల్సి ఉంటుంది. తల్లిదండ్రులు, ఇంట్లో చదువుకున్న వారితో చర్చించి భవిష్యత్తు బాగుండే. కోర్సులను ఎంచుకోవాలి. కళాశాలలో పాఠ్యాంశాల బోధన విభిన్నంగా ఉంటుంది. కేవలం పాఠ్యాంశాలకు సంబంధించిన వాటినే బోధిస్తారు. వేగంగా ఉన్న బోధనను అర్థం చేసుకోవాలి. ఏకాగ్రత ఉంటేనే ఇది సాధ్యం అవుతుంది. కళాశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలి. మంచి మిత్రులను ఎంచుకోవాలి. మార్కులకు ప్రాధాన్యం ఇవ్వ కుండా పాఠ్యాంశాల విషయ పరిజ్ఞానం పెంచుకొంటేనే భవిష్యత్తులో ఉన్నతంగా రాణించగలరు. లేకపోతే పరీక్ష తప్పి జీవితం నాశనం అయ్యే అవకాశం ఉంది.

తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి

ఇంటర్మీడియట్ చేరే నాటికి విద్యార్థులు టీనేజ్‌లో ఉంటారు. ఇది చాలా ముఖ్యమైన దశ, దీన్ని తల్లిదండ్రులు గమనించాలి. పిల్లలపై పూర్తి పర్యవేక్షణ ఉండాలి. పిల్లల స్నేహాలు, కళాశాలలో వారి ప్రవర్తన ఎలా ఉంటుందో కనుక్కొంటూ ఉండాలి. తరచూ కళాశాలకు వెళ్తూ ఉండి విద్యార్థుల పురోగతి గురించి అధ్యాపకులతో మాట్లాడుతూ ఉండాలి. కళాశాలలో చేర్పించాం అని చేతులు దులుపుకొంటే వారు మన చేయి జారిపోతారు. విద్యార్థుల ప్రవర్తనలో తేడా ఉంటే వెంటనే వారి సమస్యలు తెలుసుకోవాలి. సాధ్యమైనంత వరకు పిల్లలతో తల్లిదండ్రులు స్నేహంగా మెలగాలి. చదవాలని నిత్యం ఒత్తిడి చేయ కూడదు. వారి సామర్థ్యాన్ని బట్టి వారి నుంచి ఫలితాలను ఆశించాలి. కేవలం మార్కులు, ర్యాంకులు అంటూ ఒత్తిడి చేయకూడదు. పోటీ పరీక్షలే జీవితం కాదని విషయ పరిజ్ఞానం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని ధైర్యాన్ని ఇవ్వాలి.

యూనిఫాంలు పంపిణీ

నవతెలంగాణ-కోటగిరి

మం డల కేంద్రం లోని కోటగిరి గ్రామ పంచాయతీలో గల హరిజనవాడ, తదితర పాఠశాలలో ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లు ఎంపీపీ సునీత శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మనోహర్, ఎంపీవో మారుతి, ఏపీఎం బస్వంత్ రావ్, సీసీలు విఠల్, సుజాత, గంగారాం, సాయిబాబా, రమాదేవి, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



యూనిఫామ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మొదటి బ్యాచ్ నుంచి వంద శాతం ఫలితాలు

● ఈసారి 10జిపిఏ సాధించాం ● విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం
● విజ్ఞాన జ్యోతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గుండోజి దేవేందర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



పాఠశాల ప్రారంభించిన మొదటి బ్యాచ్ నుండి ప్రతి సంవత్సరం పదవ తరగతిలో వంద శాతం ఫలితాలను సాధిస్తున్నామని కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గుండోజి దేవేందర్ తెలిపారు. 2015-16 సంవత్సరం నుండి ఇప్పటివరకు 9 బ్యాచ్ లు పూర్తవగా ప్రతి సంవత్సరం ఉత్తమ గేర్లతో వంద శాతం ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. 2023- 24 సంవత్సరంలో మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో 10జీపీఏ సాధించిన ఏకైక పాఠశాలగా నిలవడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. 2024-25 విద్య సంవత్సరానికిగాను నవోదయ, సైనిక్ స్కూలుకు పాఠశాల నుండి విద్యార్థి లోక్షిత్ కన్నా ఎంపికవ్వడం తమ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనం అన్నారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమ వుతున్న దృష్ట్యా నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చనేందుకు తమ పాఠశాల విద్యార్థులు సాధించిన ఫలితాలే నిదర్శనం అన్నారు. పాఠశాల ప్రారంభం నుండి ప్రణాళిక బద్ధమైన బోధన, నవంబర్ లోని సిలబస్ పూర్తి చేసి డిసెంబర్ నుండి పున్ణశ్చరణ చేయించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామన్నారు. తమ పాఠశాలలో చదివే విద్యార్థులు అందరూ ఇంగ్లీష్ తెలుగు హిందీ ధారాళంగా చదవడంతో పాటు రాయడంలో సామర్థ్యం కలిగేలాగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చి 12 టెన్సెస్‌ను నోటికి చెప్పే విధంగా తయారు చేయడంతో పాటు యాక్టివాయిస్ నుండి పాసి వైస్ లోకి సులభంగా మార్చే సామర్థ్యం కలిగిస్తున్నామన్నారు. స్టేజిపైన విద్యార్థులకు మై సెల్ఫ్ ను మూడు భాషలలో 10 నుంచి 15 వాక్యాలు చెప్పే విధంగా తయారు చేయడంతో పాటు పండుగలపై జాతీయ నాయకులు సైంటిస్టుల గురించి చెప్పే విధంగా విద్య బోధన సాగుతుందన్నారు. అన్ని సబ్జెక్టులలో బేసిక్ అంశాలపై అత్యధిక పాదయాత్ర కల్పించడంతోపాటు విద్యార్థులను శారీరకంగా మానసికంగా తీర్చిదిద్దేందుకు ఆటలకు తగు ప్రాధాన్యత కూడా పాఠశాలలో కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులందరికీ ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించి ఎప్పటికప్పుడు పరిశుభ్రత ఆదర్శ ఆహారము ఆరోగ్య సూత్రాలు తెలియజేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. చదువుకో అధిక ప్రాధాన్యతనిస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా పాఠశాలను నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే తమ పాఠశాల లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యుత్ సంబంధం కలిగి అపారం గల మేనేజ్మెంట్ బందం ఆధ్వర్యంలో పాఠశాల కొనసాగుతుందని తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం తమ పాఠశాలలో చేర్పించాలని, అడ్మిషన్ ప్రారంభమైనట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలు..

ఉజ్వల భవిష్యత్తుకు బాటలు

● 'పది' ఫలితాల్లో సత్తా చాటిన సర్కారు బడులు
● 10 జీపీఏ సాధించిన 103 మంది విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ పాఠశాలలు అంటే విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నెలకొని ఉండే అవనమ్మకం క్రమేణా దూరమవుతోంది. ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబాలకు చెందిన పిల్లలే ప్రభుత్వ బడులలో చదువుతారనే భావన చెరిగిపోతూ, ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. మధ్య తరగతి వారితో పాటు, సంపన్న శ్రేణికి చెందిన అనేక కుటుంబాలు సైతం తమ బిడ్డల ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో ప్రవేశాలు లభిస్తుండడం, జవహర్ నవోదయ విద్యాలయాలలో చదువుకునే అవకాశం లభిస్తుండడం అందరినీ ఆలోచింపజేస్తోంది. నాణ్యమైన బోధన, మెరుగైన మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలు ఏటికేడాది ఉత్తమ ఫలితాలను సాధిస్తుండడం ఈ మార్పునకు కారణం అవుతోంది. ప్రైవేటు బడులకే పరిమితమైన ఆంగ్ల మాధ్యమ బోధన ప్రభుత్వ పాఠశాలల్లోనూ అందుబాటులోకి రావడంతో అనేక మంది మొగ్గు చూపుతున్నారు. హంగు, ఆర్భాటాలతో హడావుడి చేసే ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా నిజామాబాద్ జిల్లాలోని ప్రభుత్వ బడులు అద్వితీయ ఫలితాలను నమోదు చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇటీవలే ప్రకటించిన 2024 పదవ తరగతి వార్షిక ఫలితాలలో సర్కారీ బడులలో చదివిన విద్యార్థిని, విద్యార్థులు ప్రైవేటు పాఠశాల సైతం విస్తుపోయేలా తమ సత్తా చాటారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు ఈ ఒక్క జిల్లా నుండే ఏకంగా 103 మంది బాలబాలికలు 10/10 జీపీఏ సాధించడం విశేషం. ప్రభుత్వ పాఠశాలల్లో గణనీయంగా మెరుగుపడిన విద్యా ప్రమాణాలకు ఈ ఫలితాలు తార్కాణంగా నిలిచాయి. మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, మైనారిటీ రెసిడెన్షియల్ బడులలో చదివిన అనేకమంది బాలబాలికలు 10 గ్రేడ్ పాయింట్లు సాధించి సత్తా చాటారు. అన్నింటికి మించి రెసిడెన్షియల్, ఆదర్శ పాఠశాలలే కాకుండా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు సైతం 10/10 గ్రేడ్ పాయింట్స్ సాధించి సర్కారీ బడుల ఖ్యాతిని చాటారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతుల కల్పన పనులను చేపట్టి అన్ని సౌకర్యాలను మెరుగుపర్చడం, ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం పెంపుపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తుండడం సత్ఫలితాలు సాధనకు దోహదపడుతోంది. ఉపాధ్యాయులు సైతం సర్కారీ బడులలో నాణ్యమైన విద్యను బోధిస్తూ, విద్యార్థులు స్వచ్ఛందంగా ప్రవేశాల పట్ల ఆకర్షితులయ్యేలా కృషి చేస్తున్నారు. అన్ని వసతులతో కూడిన ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులకు క్రీడలలోనూ భాగస్వామ్యం చేస్తూ వారి శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడుతున్నారు. అన్నింటికి మించి పదవ తరగతి విద్యార్థులకు సాధారణ తరగతులతో పాటు స్పెషల్ క్లాసెస్ నిర్వహిస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధించేలా జిల్లా పాలనాధికారి పర్యవేక్షణలో జిల్లా విద్యా శాఖ ప్రత్యేక కృషిని కొనసాగిస్తుండడం సత్ఫలితాలను అందిస్తోంది.



నిజామాబాద్ నగరంలోని బోర్గాం జెడ్పీహెచ్ఎస్ (ఫైల్)

10/10 జీపీఏ సాధించిన ప్రభుత్వ బడులు ఇవే..

బాల్కొండ, సాలూర, నూత్పల్లి, కంజర మహాత్మా జ్యోతిబాపూలే, సుద్దపల్లి, కంజర, ధర్మారం, పోచంపాడ్, ఆర్మూర్ రెసిడెన్షియల్ పాఠశాల, చీమన్‌పల్లి పాఠశాల, పోచంపాడ్, ఎడపల్లి, కంజర బాలుర రెసిడెన్షియల్ స్కూల్, రాంపూర్ పాఠశాల, బాల్కొండ, ఆలూర్ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, పెర్కిట్, ఇందల్వాయి కేజీబీవీ, మామిడిపల్లి, డిచ్‌పల్లి, ధర్పల్లి, జక్రాన్‌పల్లి ఆదర్శ పాఠశాల, బాల్కొండ పాఠశాల, బోర్గామ్ జెడ్పి హైస్కూల్, ముప్కాల్ హైస్కూల్, నవీపేట్ బాలికల ఉన్నత పాఠశాల, ఆలూర్ హైస్కూల్, ఇస్సాపల్లి హైస్కూల్, వేల్పూర్ హైస్కూల్, ముప్కాల్ హై స్కూల్, తల్వేద, ఐలాపూర్, మాచ్కూర్, పడకల్, వెల్మల్, పోచంపాడ్, తొండాకూర్ స్కూల్, మోతె, బాల్కొండ, డొంకేశ్వర్, కమ్మరపల్లి, భీంగల్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు 10 జీపీఏ సాధించి తమ ప్రతిభను చాటారు.

ఐఐటీ లో సీటు సాధించడమే లక్ష్యంగా ముందుకెళ్తా



● పల్లవి (దాస్ నగర్, ఎం.జె.పీ పాఠశాల విద్యార్థిని)

వ్యవసాయ కుటుంబ నేపథ్యం కలిగిన తాను ప్రతిష్టాత్మక విద్యా సంస్థలో ఐ.ఐ.టీలో సీటు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. బాసరలోని ట్రిపుల్ ఐ.టీలో చదువుతున్న మా అన్నను స్ఫూర్తిగా తీసుకుని ఈ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాను. పదవ తరగతిలో 10 గ్రేడ్ పాయింట్స్ రావడానికి పాఠశాలలో ఉపాధ్యాయులు అందించిన బోధన ఎంతగానో దోహదపడింది. అన్ని వసతులను అందుబాటులో ఉంచుతూ, ప్రణాళికాబద్ధంగా పాఠాలను బోధించడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తూ అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తానని పూర్తి నమ్మకం ఉంది.

తల్లిదండ్రుల కలను సాకారం చేస్తా

● దాక్షాయణి, (బోర్గాం, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని)



తాను గొప్ప ఇంజనీర్ అయి తల్లిదండ్రుల కలను సాకారం చేస్తా. స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే అనుకున్న గమ్యాన్ని సాధించవచ్చు. ఈ దిశగా కీలకమైన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 10 గ్రేడ్ పాయింట్స్ సాధించడం ఆత్మవిశ్వాసాన్ని ద్విగుణీకృతం చేసింది. ఉపాధ్యాయులు అంకిత భావంతో పాఠ్యాంశాలు బోధిస్తూ, క్రమశిక్షణను అలవర్చడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. తన తండ్రి ఆటో డ్రైవర్, తల్లి గృహిణిగా కుటుంబాన్ని పోషిస్తున్నారు. భవిష్యత్తులో ఇంజనీర్ అయి వారికి చేయూతగా నిలుస్తా.

ఐపీఎస్ సాధించడమే లక్ష్యం



● సీహెచ్.అంకిత . దాస్ నగర్, మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల

సివిల్స్ పరీక్షలు రాసి ఐపీఎస్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. నా తల్లిదండ్రులు, గురువుల తోడ్పాటుతో తప్పనిసరిగా లక్ష్యాన్ని సాధిస్తానని గట్టి నమ్మకం ఉంది. పదవ తరగతిలో 10 గ్రేడ్ పాయింట్స్ సాధించడం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది. ప్రస్తుతం ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడంపై దృష్టి పెట్టాను. పాఠశాలలో చక్కటి ప్రణాళికతో, అర్థమయ్యే విధంగా బోధన చేయడం అత్యుత్తమ మార్కుల సాధనకు దోహదపడింది. ఖో-ఖో, అథ్లెటిక్స్ లోనూ చక్కటి ప్రవేశం ఉండేలా తీర్చిదిద్దారు. తన ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయులు ఐఐటీ తరగతులను అదనంగా బోధించే పరాస్ చెరు ఇంద్రేశం వద్ద గల ఎంజేపీలో తనను రెండేళ్ల పాటు చదివించారు. పదవ తరగతి పరీక్షలను తిరిగి దాస్ నగర్ పాఠశాల నుండే రాశాను. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తా, తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తెస్తా.

జ్యోతిబాపూలే విద్యా సంస్థలోనే ఇంటర్‌లో చేరాను

● జీవని, (దాస్ నగర్, ఎం.జె.పీ పాఠశాల విద్యార్థిని)



చక్కటి ప్రణాళికతో బోధనను అందిస్తున్న దాస్ నగర్ వద్ద గల మహాత్మా జ్యోతిబాపూలే విద్యా సంస్థలోనే ఇంటర్మీడియట్ కోసం అడ్మిషన్ తీసుకున్నాను. ఇక్కడి ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధన చేయడమే కాకుండా అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ, చక్కటి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. నూటికి నూరు శాతం సిలబస్‌ను పూర్తి చేసి, పరీక్షలకు ముందు పునశ్చరణ తరగతులను నిర్వహించడం, ఎలాంటి ఒత్తిడికి లోను చేయకుండా పాఠాలను సులభంగా ఆకళింపు చేసుకునేలా తర్ఫీదును ఇవ్వడం వల్ల పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు దోహదపడింది. వసతి, సదుపాయాల విషయంలోనూ ఎలాంటి లోటు లేకుండా ఇంటి వాతావరణాన్ని మరిపించారు. ఇప్పటికైతే మంచి మార్కులతో ఇంటర్ పూర్తి చేశాక, బీ.టెక్ చేయాలని నిర్ణయించుకున్నాను.

మెరుగైన విద్యనే లక్ష్యం

● అన్నింట్లోనూ సాందీపని కళాశాల హవా..

నవతెలంగాణ-కామారెడ్డి

మెరుగైన విద్యనే తమ లక్ష్యమని సాందీపని కళాశాల యాజమాన్యం తెలిపింది. తమ కళాశాలలో అనుభవజ్ఞులైన విద్యావేత్తలతో సాందీపని కళాశాలను నడిపిస్తున్నామని వివరించారు. విద్యార్థుల్లో సైతం ఆ కళాశాల అంటే నమ్మకం, విద్యార్థుల తల్లిదండ్రులకు విశ్వాసం ఉన్నదని పేర్కొన్నారు. మొన్న ప్రకటించిన.. ఇంటర్మీడియట్ ఫలితాలలో సాందీపని విద్యార్థులు జయకేతనం ఎగురవేసినట్టు తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ మొదటి, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి అన్ని విభాగాల్లోనూ సాందీపని విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్నారని వివరించారు. డిగ్రీ ఫలితాల్లో సైతం హవా కొనసాగించారని తెలిపారు. విద్యలోనే కాకుండా సంస్కృతిక కార్యక్రమాల్లో సైతం ఏ సందర్భం వచ్చినా సందర్భానికి తగ్గట్టుగా విద్యార్థులకు వాటిపై అవగాహన కల్పిస్తూ వారిచే కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని యాజమాన్యం తెలిపింది. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేపడుతూ.. కామారెడ్డిలో సాందీపని కళాశాలను నడుపుతున్నామని వివరించారు. ఇంతటి పోటీ ప్రపంచంలో సైతం చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను హైదరాబాద్ పంపకుండా సందీపనీ కళాశాలలోనే చేర్పిస్తున్నారని తెలిపింది.



బోధన్‌లో జనసేన పార్టీ అభిమానుల సంబురాలు



కేక్‌కట్ చేస్తున్న అభిమానులు

నవతెలంగాణ-బోధన్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జనసేన పార్టీ, అలాగే బుధవారం రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం బోధన్ పట్టణంలో జనసేన పార్టీ నాయకులు, అభిమానులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, జనసేన పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం కేక్ కటింగ్ , స్వీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ జనసేన పార్టీ అధ్యక్షులు ఇంచార్జ్ పవన్ శివ, ఉపాధ్యక్షులు రమేష్ దాస్, ప్రధాన కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ షేక్ మొహమ్మద్, కార్యదర్శి గబ్బర్ సింగ్, వివిధ విభాగాల అధ్యక్షులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేస్తున్న హెచ్ఎంకు ఎమ్మెల్యే ఘన సన్మానం



నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని బీటీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసే ఈ నెలలో ఉద్యోగ విరమణ పొందుతున్న హెచ్ఎం అజీముద్దీన్‌ను బుధవారం బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. హెచ్ఎం అజీముద్దీన్ ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి ఎందరో విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఆయన అందించిన సేవలు మర్చిపోలేనివని అన్నారు. కార్యక్రమంలో రాకాసిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జెసి ప్రధానోపాధ్యాయులు బాలచంద్ర తదితరులున్నారు.

పాఠశాల శుభ్రం చేసిన విద్యార్థులు

నవతెలంగాణ-బిచ్కుంద

పాఠశాలకు వెళ్లి పెన్ను పుస్తకాలు పట్టాల్సిన చిన్నిచేతులు.. తరగతి గదుల్లో పేరుకుపోయిన బూజు దులిపి, పాఠశాల ఊడ్చి, పరిసరాలు శుభ్రం చేసే దుస్థితి ఏర్పడింది. పాఠశాల ప్రారంభం రోజే.. బిచ్కుంద మండల కేంద్రంలోని దత్తనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు బూజు దులిపి పాఠశాల మొత్తం ఊడ్చి శుభ్రం చేసిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఇది చూసిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకోడానికి పంపిస్తే విద్యార్థులతో పని చేయించడం ఎంతవరకు సమంజసమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బందితో పాఠశాలలు శుభ్రం చేయాల్సి ఉండగా గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం.. ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులతో పని చేయించడంతో ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న అసౌకర్య వసతుల మధ్య విద్యాభ్యాసం చేయడానికి తమ పిల్లలను ఎలా పంపించాలని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా పాఠశాల శుభ్రత విషయంలో సిబ్బందిని ఏర్పాటు చేసి చదువుకోడానికి వచ్చిన విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



పాఠశాలను శుభ్రం చేసి చెత్తను పారేస్తున్న విద్యార్థులు

ప్రయివేటు ఆస్పత్రుల్లో మొక్కుబడి తనిఖీలా..?

- సీఐటీయూ ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్‌వోకు వినతి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఐఎంఏ నివేదికను యథావిధిగా ప్రభుత్వానికి పంపడం వెనకాల మర్మమేటని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. ప్రయివేటు హాస్పిటల్లో బాగోతాన్ని బయటపెట్టాలని డిఎంఅండ్‌హెచ్ఓకి వినతిపత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో తనిఖీల కోసం ఏర్పాటుచేసిన వైద్యశాఖ బృందాలు ఓవైపు జిల్లా అంతటా జల్లెడ పట్టాయని, కానీ నిజామాబాద్ నగరంలో మాత్రం ఇప్పటివరకు ఏ ఒక్క ఆసుపత్రిలో తనిఖీలు చేయడం లేదని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించే విధంగా వేసిన కమిటీని మార్చి ఇతర అధికారులతో కొత్త కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈవీఎల్ నారాయణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కటారి రాములు, సిఐటియు జిల్లా నాయకులు విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



డీఎంఅండ్‌హెచ్‌వోకు వినతి పత్రాన్ని అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

సేవారంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

పేదల సంక్షేమం కోసం సేవా రంగాన్ని కొనసాగిస్తున్న ప్రభుత్వం ఆ రంగాన్ని పట్టించుకోవడం లేదని సీఐటీయూ రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ అన్నారు. బుధవారం సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవా రంగానికి పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయించకపోవడం, సేవ రంగం నుంచి ప్రభుత్వానికి డబ్బులు రావనే ఉద్దేశంతో ఈ రంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు. సేవ రంగానికి అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయించి పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందేలా చూడాలన్నారు. నేడు అడ్డ మీద పనిచేసే భవన నిర్మాణ కార్మికులు నెలకు రూ.20 వేలు సంపాదిస్తున్నారని, అలాంటిది ఉదయం నుంచి రాత్రి వరకు సేవా రంగాలలో పనిచేసే వారి వేతనాలు మాత్రం రూ.15వేలు దాటడం లేదన్నారు. ఆశ, అంగన్వాడీ, మున్సిపల్, గ్రామపంచాయతీ తదితర కార్మికులకు కల్పించే హక్కులు కల్పించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్, మున్సిపల్ కార్మిక నాయకులు రాజనర్సు, మహమ్మద్, అంగన్వాడీ అధ్యక్షురాలు బాబాయ్, ఆశ, అంగన్వాడీ, మున్సిపల్, గ్రామపంచాయతీ తదితర కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యనందించాలి

- ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

నవతెలంగాణ-పిట్లం

ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన విద్యనందించాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సంస్కృతిని, దేశాన్ని ప్రభావితం చేసేది విద్య అని కొనియాడారు. విద్య ప్రైవేటుపరమైనప్పటి నుంచి వ్యాపారమైందన్నారు. విద్యార్థులకు దశ దిశ నిర్దేశించేది ఉపాధ్యాయులేనని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో అర్హత లేని ఉపాధ్యాయులచే తల్లిదండ్రులను అట్రాక్ట్ చేసుకొని సుమారుగా ఒక సంవత్సరమునకు లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కచ్చితంగా అంతర్మథనం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉద్యోగం చేస్తున్నామనే భావన కాకుండా సమాజ నిర్మాణానికి పాటుపడి విద్యార్థుల పునాదులు వేయాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు భుజస్కందాల మీద వేసుకుని నిజమైన పౌరులుగా తయారు చేస్తున్నామనే దీక్ష, పట్టుదలతో ఉన్నట్లయితే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మెరుగుపడుతుందన్నారు. పాఠశాలకు వెళ్తున్నాం.. వస్తున్నాం.. అనేది కాకుండా నిర్దిష్టమైన ఆలోచనలతో పాఠశాలకు వెళ్లి పాఠాలు నేర్పినట్లయితే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అంతకుముందు మండల కేంద్రంలోని విగ్రహం నుంచి గంగా శ్రీనివాస్ ఇంటి వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ 8 మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో కలిసి జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, ఎంఈఓ దేవిసింగ్ (ప్రధానోపాధ్యాయులు) ఐకెపి ఏపీఎం శిరీష, పిఆర్ ఏఈ మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్‌రెడ్డి, మండలాధ్యక్షులు జాంబిగే హన్మాండ్లు, టౌన్ అధ్యక్షులు చిప్ప శివ, సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, బొడ్డ రాజు, శ్రీనివాస్‌రెడ్డి, రవి, బాల్‌రాజ్, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

రామారెడ్డి ఇన్‌చార్జి తహసీల్దార్‌గా లక్ష్మణ్

నవతెలంగాణ-రామారెడ్డి

రామారెడ్డి ఎమ్మార్వోగా పనిచేసిన రోజాను ఉన్నతాధికారులు హైదరాబాద్‌కు బదిలీచేయగా.. ఆమె స్థానంలో ఆర్డీఓ ఆఫీస్‌లో పనిచేస్తున్న లక్ష్మణ్ ఇన్చార్జి తహశీల్దార్‌గా బుధవారం బాధ్యతలు చేపట్టారు.



లక్కీ డ్రా తీస్తున్న అదనపు కలెక్టర్

మిషన్ భగీరథ

కుళాయి సర్వేను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-దోమకొండ

గ్రామాల్లో గల మిషన్ భగీరథ పథకం కుళాయి కనెక్షన్‌ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దోమకొండ మండల కేంద్రంలోని మిషన్ భగీరథ పథకం కుళాయి కనెక్షన్ సర్వేను బుధవారం పరిశీలించి అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ పథకం సర్వేను త్వరగా పూర్తి చేయాలని, గ్రామాల వారీగా ఇప్పటివరకు ఇచ్చిన డేటాను 100 శాతం గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులకు కుట్టిస్తున్న ఏకరూప దుస్తులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పివో శ్రీనివాస్, ఎంపివో తిరుపతిరెడ్డి, ఏపీఎం రాజు, ఏపివో రజని, పంచాయతీ కార్యదర్శి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



రికార్డును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

విద్యతోనే గుర్తింపు

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

విద్య ద్వారానే సమాజంలో వ్యక్తులకు గుర్తింపు లభిస్తుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 3, 5, 8వ తరగతుల్లో గిరిజన బాలురు, బాలికల ఎంపిక కోసం లక్కీ డ్రా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్కీ డ్రాలో విజేతగా నిలిచిన చిన్నారులను అభినందించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. మూడవ తరగతిలో 11 సీట్లు ఉండగా 59 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఐదవ తరగతిలో ఆరు సీట్లకు 68 మంది విద్యార్థులు, 8వ తరగతిలో ఐదు సీట్లకు 32 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. మొత్తం 22 సీట్లకు 159 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని పేర్కొన్నారు. 22 మందిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఆవు మృత్యువాత



విద్యుదాఘాతంతో మృతి చెందిన ఆవు

నవతెలంగాణ-లింగంపేట్

విద్యుద్ఘాతంతో ఆవు మృత్యువాతపడింది. ఈ ఘటన మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని దామరాములుకు చెందిన ఆవు రోజువారి మాదిరిగానే మేతకు వెళుతుండగా గ్రామ సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి ఆవు అక్కడికక్కడే మృత్యువాతపడింది. ప్రమాద సమాచారాన్ని స్థానిక జేఎల్ఎం రాజుకు తెలపడంతో ఆయన ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. ప్రమాదం జరిగిన నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన ఆవు విలువ రూ.60 వేలకుపైగా ఉంటుందని బాధితుడు తెలిపారు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

- వేర్వేరు చోట్ల ఘటనలు





రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు

నవతెలంగాణ-భిక్కనూర్

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. వేర్వేరు చోట్ల ఈ ఘటనలు బుధవారం చోటుచేసుకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జంగంపల్లి గ్రామానికి చెందిన రాజు (25) తాడ్వాయి మండలం డప్పు కొట్టడానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజు అక్కడికక్కడే మరణించారు. అలాగే మల్లుపల్లి గ్రామం నుంచి చందా (40), అబ్దుల్లా (36) దుబాయ్ వెళ్లడానికి సిరిసిల్ల పట్టణంలో ఇంటర్వ్యూ కొరకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గంభీరావుపేట్ పెద్దమ్మ స్టేజి వద్ద డీసీఎం వ్యాన్ ఢీకొనడంతో అబ్దుల్లా, చందా అక్కడికక్కడే మరణించారు. రోడ్డు ప్రమాదంలో మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఒకేరోజు మరణించడంతో ఆయా గ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిశీలన

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ షేక్ సలాం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్ అయిన విద్యార్థుల సంఖ్యను ప్రిన్సిపాల్ హేమచందర్‌ను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో మొదటి సంవత్సరంలో 15 మంది అడ్మిషన్ అయినట్లు ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఫస్టియర్ 20 మంది విద్యార్థులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అడ్మిషన్లు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని ఆయా గ్రామాల విద్యార్థులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలిస్తున్న ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ షేక్ సలాం

అంగన్వాడీ కేంద్రాలను

సందర్శించిన కేంద్ర బృందం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని అంగన్వాడీ కేంద్రాలను కేంద్ర బృందం సభ్యులు సందర్శించారు. బుధవారం మండలంలోని పోల్కంపేట్, లింగంపేట్ గ్రామాలలో గల అంగన్వాడీ కేంద్రాలను ఎన్‌సిడిఎఫ్ జాతీయ బృందం సభ్యులు సందర్శించారు. ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో పోషణతో బాధపడుతున్న పిల్లలను ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను అంగన్వాడీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఎత్తు, బరువులు పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలోని రిజిస్ట్రేషన్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిఓఈ జాతీయ బృందం సభ్యులు డాక్టర్ ఆల్కా మాతూర్ రేశ శాయ్, గీతిక గోనార్, ఎల్లారెడ్డి ప్రాజెక్టు డైరెక్టర్ సరిత, సూపర్వైజర్లు స్వరూప, లత, భారతి తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎన్‌సిడిఎఫ్ జాతీయ బృందం సభ్యులు

పిడుగుపాటుతో వాటర్ ట్యాంక్ ధ్వంసం

- తృటిలో తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని బోర్గం (కే) గ్రామంలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు పసుల గంగాధర్ ఇంటిపై వాటర్ ట్యాంక్ మీద భారీ పిడుగు పడింది. ఈ పిడుగు పాటుతో ఇంటిపైన గల వాటర్ ట్యాంకు ధ్వంసమైంది. ట్యాంకుకు నాలుగు రంధ్రాలు పడ్డాయి. స్లాబుపై రెండు గుంతలు కూడా పడ్డాయి. పిడుగుపడినప్పుడు కుటుంబ సభ్యులు ఇంట్లోనే ఉన్నారు. తృటిలో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. పిడుగు పాటుతో భారీ శబ్దం రావడంతో.. స్థానికులు సైతం భయభ్రాంతులకు గురయ్యారు.



ట్యాంక్‌పైన పిడుగుపడటంతో ట్యాంకు ధ్వంసం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
14
నిజామాబాద్
గురువారం | జూన్ 13, 2024 | www.navatelangana.com

కోమన్‌పల్లి పాఠశాలలో దేశ నాయకుల చిత్రపటాల వితరణ



నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని కోమన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దేశనాయకుల చిత్రపటాల వితరణ కార్యక్రమం నిర్వహించారు. పిఆర్‌టియూ మండల అధ్యక్షులు ఇట్టం గోపాల్ పదివేల రూపాయల విలువ చేసే నాయకుల చిత్రపటాలు ప్రధానోపాధ్యాయురాలు కవిత కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశానాయకుల చిత్రపటాల ద్వారా విద్యార్థులు ఆయా దేశనాయకుల నాయకత్వ లక్షణాలు, వారి చరిత్ర, వారు దేశానికి చేసిన సేవలు గురించి తెలుసుకోవడమే కాకుండా, స్ఫూర్తిని పొందుతారని అన్నారు. ఇట్టం గోపాల్ దాతృత్వానికి అభినందించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల అధ్యక్షులు లావణ్య, కమిటి సభ్యులు ఉపాధ్యాయులు వినోద్ కుమార్, చిన్నయ్య, భగవంత్ రావు, వినోద్, జయశ్రీ, రాజేందర్ గౌడ్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దుబాయ్‌లో గుండెపోటుతో కొత్తపల్లి వాసి మృతి

నవతెలంగాణ-ముప్కాల్


భూమేశ్వర్ (ఫైల్)

బతుకు దెరువు కోసం గల్ఫ్ దేశమైన దుబాయ్ వెళ్లిన కోట భూమేశ్వర్ (49) ఆదివారం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కోట భూమేశ్వర్ 30 ఏళ్లుగా దుబాయ్‌లో ఒక ప్రముఖ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు గత నెల స్వదేశానికి వచ్చి ఈ నెల 5న తిరిగి దుబాయ్ వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ ఆదివారం ఉదయం నిద్రలేచిన కొద్దిసేపటికి గదిలోని స్నేహితులతో మాట్లాడుతుండగా గుండెనొప్పితో పడిపోగా సీపీఆర్ చేసి ఆసుపత్రికి తరలిస్తుండగా మరోమారు గుండెపోటు రావటంతో భూమేశ్వర్ మృతి చెందినట్లు అక్కడి స్నేహితులు ఫోన్ ద్వారా సమాచారం కుటుంబ సభ్యులకు అందించారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నారు. భూమేశ్వర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.


భీంగల్ రూరల్: విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న పలువురు


ఆర్మూర్‌లో...


భీంగల్‌లో...



డిచ్‌పల్లిలో...

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ బోధన

- ఏకరూప దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-విలేకరులు

కమ్మర్‌పల్లి : ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన, ఉత్తమ బోధన అందుతుందని ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలల పున్షప్రారంభం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ బుక్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందుతుందని, ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యమైన ఉచిత మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు అందించడంతోపాటు ఎన్నో సౌకర్యాలను, వసతులను విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మెండొర : మండలంలోని వివిధ గ్రామాలలో స్కూల్ యూనిఫామ్‌లను ఎఎపిసి కమిటీ ఆధ్వర్యంలో, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుకన్య కమలకర్, ఎంపీడీవో వనజ, తహసీల్దార్ సంతోష్, డిపిఎమ్ మారుతి, ఎఎపిసి చైర్ పర్సన్‌లు పాల్గొన్నారు.

మోపాల్ : మండలంలోని న్యాల్కల్ గ్రామంలో గల ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరియు కంజర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మండల్ తహసీల్దార్ రామేశ్వర్, మండల అభివృద్ధి అధికారి లింగం నాయక్‌తో కలిసి ఏపీఎం మోహన్ ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాల్కల్ మాజీ సర్పంచ్ గంగా ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

భీంగల్ : పట్టణ కేంద్రంలోని బోయగల్లిలో గల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల విద్యాధికారి స్వామి, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ చేతుల మీదుగా ఏక రూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ఉచిత విద్యను అందించడంతోపాటు పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను ఉచితంగా కల్పిస్తుందని అన్నారు. కనుక వీటిని సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు వాసు, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్ : పాఠశాలలు పున: ప్రారంభం కావడంతో విద్యార్థులకు మొదటి రోజే ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ వైస్ ఎంపీపీ గొజ్జి దేవేందర్ అందజేశారు. ప్రభుత్వ బడుల్లోనే ప్రైవేట్‌కు ధీటుగా విద్యనందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బడుల్లోనే తమ పిల్లలను చదివించాలన్నారు. కష్టపడి చదివితేనే ఉన్నత స్థాయికి ఎదగొచ్చని విద్యార్థులకు చెప్పారు.

సిరికొండ : ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తహసిల్దార్ రవీందర్‌రావు అన్నారు. మండలంలోని రావుట్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఇదే గ్రామం నుంచి ప్రభుత్వ బడిలో చదువుకొని ఎంతోమంది ఉన్నత స్థాయిలో నిలిచారని అన్నారు. విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోట రాజన్న, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లింబవ్వ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : పాఠశాలల పున్హ ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశం ప్రకారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫామ్ విద్యార్థులకు అందజేసినట్లు మండల విద్యాధికారి ఆంద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని చౌట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ ఆంజనేయులుతో కలిసి ఆయన పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుటలో గ్రామ సమాఖ్య, మహిళా సంఘాల సభ్యులు చొరవ తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సమాఖ్య అధ్యక్షులు కమల, సీసీ పీరియ, వీవోఏలు, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు బంతిలాల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ : జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ "జిల్లా డీఆర్డీఏ" నిజామాబాద్ ఆధ్వర్యంలో మండలకేంద్రానికి చెందిన (ఐకేపీ) మహిళ శక్తి సమాఖ్య ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులు పాఠశాల యూనిఫామ్‌లను మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ.. మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసిస్తున్న 1,164 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టడం జరిగిందని అన్నారు. దుస్తులను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, కో-అప్షన్ సభ్యులు మునిరొద్దీన్, ఏపీఎం ప్రసాద్ రావ్, ముప్కాల్, రెంజర్ల ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాం, రవి కుమార్, ఐకేపీ సీసీ ప్రణీత, వివోఏలు అరుణ, కావ్య, రాధిక, అర్చన, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

భీంగల్ రూరల్ : భీంగల్ మండలం లోని జాగీర్యాల, ఎంజీ తండా, రూప్ల తండా గ్రామాల్లోని జడ్‌పీహెచ్‌ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత స్కూల్ దుస్తులు, పాఠ్య పుస్తకాలు నోట్ బుక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సంతోష్ కుమార్, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు గ్రామ మాజీ సర్పంచ్, గ్రామ ఎంపీటీసీ, మాజీ ఉప సర్పంచ్, గ్రామ సెక్రెటరీ, స్కూల్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివితే మాత్రమే విద్యార్థులకు అన్ని విధాల శ్రేయస్కరం. ఉచిత పాఠశాల దుస్తులతో పాటు, ఫీజులు వసూలు చేయకుండా నాణ్యమైన చదువు, మధ్యాహ్న భోజన పథకం, చదువులో మంచి ర్యాంకు వస్తే ప్రభుత్వ ఉద్యోగం సంపాదించే అవకాశం కూడా ఉంటుందని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలిపారు.

ఆర్మూర్ : పట్టణంలోని రాంమందిర్ పాఠశాల, మండలంలోని పలు గ్రామాల పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్డీవో రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, చైర్‌పర్సన్ లావణ్య హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నా మన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని వారు సూచించారు. మండలంలోని మచ్చర్ల గ్రామ పాఠశాలలో ఎంపీపీ పస్క నర్సయ్య, మండల విద్యాధికారి రాజగంగారాం, తదితరులు పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు.

మగ్గిడి ఉన్నత పాఠశాలలో..

మండలంలోని మగ్గిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు టి.హరిత ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్, గంగాధర్, సురేష్, గోవర్ధన్ గీత, శ్రీనివాస్, రంజిత్, అనిల్ మధు, శ్రీనివాస్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ : నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్కాపూర్ ఏ గ్రామపంచాయతీ పరిధిలోగల ప్రాథమిక పాఠశాలలో పాఠ్య పుస్తకాలు, దుస్తులను ఎంపిటిసి దొంతి శాంతాసాయన్న ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ మరియు సిబ్బంది, ఐకెపి సిబ్బంది, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఎంపీపీ కుంచాల విమల అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్ కుమార్ ఇన్చార్జి ఎంఈఓ శ్రీనివాస్ ఏపీఎం రవీందర్ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శారద ప్రధానోపాధ్యాయుడు ప్రతాప్ విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు జంగం అశోక్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ బైండ్ల రాధ హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందిస్తారని, బాగా చదువుకొని ఉత్తములు కావాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూపారాణి, గౌతమి, లలిత, ఐకెపి వివోఏలు నాగమణి, లాస్య తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ : ఎంపీడీవో లింగం నాయక్ బాడ్సి, న్యాల్కల్ గ్రామాల్లోని అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో భాగంగా అక్కడ జరుగుతున్న పనులు పర్యవేక్షించారు. విద్యార్థులకు పాఠ్యపు పుస్తకాలను పంపిణీ చేశారు.

మాక్లూర్ : మండలంలోని గుత్ప, మాక్లూర్ గ్రామాల్లో బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణి బుదవారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాక్లూర్ ఉర్దూ పాఠశాలలో జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువు నేర్చుకునాని తెలిపారు. ఎన్నికల అప్పుడే పార్టీలు అని గుర్తుచేశారు. అభి--వృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా పోరాడుతానాని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మస్తా ప్రభాకర్, ఎంపీడీఓ క్రాంతి, మండల కో ఆప్షన్ మెంబర్ హైమ్మదు, ఎంపీటీసీ వెంకటేశ్వర రావు, ఏపీఎం అనిల్, డీపీఓ నీలిమ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ పాల్గొన్నారు.

మోపాల్ : మండలంలోని మంచిప్ప గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ పాఠ్య పుస్తకాలను నోట్ బుక్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ముందుగా విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు సరస్వతి విగ్రహానికి పూజలు పూజలు చేసిన అనంతరం పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీడిసి అధ్యక్షులు నరేష్, కార్యదర్శి దేవదాస్, సాయిరాం, రాజేష్, సత్యనారాయణ, శ్రీనివాస్ గ్రామాభివృద్ధి కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : ఇందల్‌వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలను ఎంపిడిఓ అనంత్ రావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకటి నుండి ఐదవ తరగతి విద్యార్థులకు సమయానికి కంటే ముందే పాఠశాలకు దుస్తులు వచ్చాయని, పాఠశాలలు ప్రారంభ రోజు అందజేయడం అభినందనీయమన్నారు. ఇతర పాఠశాలలకు సైతం సమయానికి ముందే అందజేసే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిఎం సువర్ణ, సిసి ఉదయ్ కుమార్, గోవింద్, అనూరాధ,ఒబి, సిఎ పాల్గొన్నారు.

ఏర్గట్ల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రజాప్రతినిధులు, ఎంపీపీ ఉపేంధర్‌రెడ్డి, ఎంపిటీసీ జక్కని మధుసూదన్, ఎమ్మార్వో మహమ్మద్ యూసుఫ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐకేపీ శ్యామ్, విఓ ఉమారాణి, వీడీసీ అధ్యక్షులు నర్సయ్య, క్యాషియర్ సోమ లింగారెడ్డి, సీసీ సంతోష్, విఓఏలు రాజ్‌కుమార్, మమత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కమ్మర్‌పల్లిలో...


మోపాల్‌లో...


ముప్కాల్‌లో...


నిజామాబాద్ రూరల్ మండలంలో...

ఐసిడిఎస్ పిడి రసూల్‌బి వైఖరి మార్చుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ఐసిడిఎస్ పిడి రసూల్ బి వైఖరి మార్చుకోవాలని, లేకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. బుధవారం అడిషనల్ కలెక్టర్‌కు ఐసిడిఎస్ పిడి వైఖరిపైన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలోని అంగన్వాడి ఉద్యోగులు అత్యధిక భాగం సిఐటియు సంఘంతో ఉన్నందున వారి సమస్యలపై ప్రశ్నిస్తున్నందున సిఐటియు యూనియన్‌పై కక్షతో ఉద్యోగులను యూనియన్ మారాలని, పోరాటాలు చేయకూడదని ఒత్తిడి చేస్తు న్నారని తెలిపారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య స్ఫూర్తి కి విరుద్ధంగా ఉందని, మరొక సంఘానికి వత్తాసు పలుకుతూ, కక్షపూరితంగా కావాలని సి ఐటియు నాయకుల కేంద్రాలను మాత్రమే తనిఖీల పేరుతో మానసికంగా ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ఈ వైఖరి మారాలని అన్నారు. అదేవిధంగా ఉంటే ఆమె వైఖరికి వ్యతిరేకంగా పోరాటాలను చేస్తామని తలెఇపారు. సిఐటియూను వీడి బయటకు వచ్చి ఇతర సంఘాల్లో చేరాలని ఒత్తిడి చేయడం నాయకులపై కక్షపూరితంగా తనిఖీల పేరుతో మానసికంగా ఒత్తిడికి గురి చేస్తున్నారని తెలిపారు.


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, తదితరులు

తన మాట వినకుండా ఉంటే అధికారులతో మెమోలు జారీ చేస్తూ ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, సంఘం పట్ల ఇదే వైఖరితో ఉంటే ఆమె వైఖరికి వ్యతిరేకంగా పోరాటాలను చేస్తామని అన్నారు. ఐసిడిఎస్ రసూల్ బి సమస్యలపై దృష్టి పెట్టాలని, అదేవిధంగా 10 నెలల నుండి అంగన్వాడి సెంటర్ అద్దెలు, కూరగాయల బిల్లులు, టీఏలు రాలేదని, వివిధ కార్యక్రమాల నిర్వహణకు అయ్యే ఖర్చులు ఇవ్వడం లేదని, దీనికి తోడు ఐసిడిఎస్‌కు సంబంధం లేనివి అప్పగించటంతో సెంటర్ నిర్వాహణ కుంటు పడుతుందని తెలిపారు. కావున ఐసిడిఎస్‌కు సంబంధం లేని పనులు అప్పగించకూడదని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవగంగు, పి.స్వర్ణ, చంద్రకళ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు రఘురాం నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రైల్వే స్టేషన్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురాం నాయక్ మాట్లాడుతూ మే 5న పరీక్షను నిర్వహించారని, దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని తెలిపారు. ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వారి అనుమానాలకు సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం అని, వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుందని తెలిపారు. తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని


నినాదాలు చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని అన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని అన్నారు. లీకేజ్ బాధితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలిలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా సమితి సభ్యులు దినేష్, చోటు, నాయకులు శిరీష, సుధాకర్, టోకు, నవిన్, రంజిత్, రాధాకృష్ణ, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న కానిస్టేబుళ్లకు సన్మానం

నవతెలంగాణ-భిక్కనూర్



పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న వెంకట్ రాములు, శ్రీనివాస్ కానిస్టేబుల్‌లను పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై సాయికుమార్, కానిస్టేబుల్ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సాధారణ బదిలీలలో భాగంగా భిక్నూర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన వెంకట్ రాములు, సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌కు శ్రీనివాస్ నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల పనులు పరిశీలన

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



మండల కేంద్రంలో కొనసాగుతున్న ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల పనులను బుధవారం ఎంపీపీ టేకులపల్లి వినీత జడ్పీటిసి మనోహర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల వివరాలను కాంట్రాక్టర్ సిద్ధిరాములు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆయనకు ఆదేశించారు. పనులలో నాణ్యత లోపించకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో వారి వెంట దుర్గారెడ్డి, వంశీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య

- సూచించిన పలువురు ప్రజాప్రతినిధులు
- విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-విలేకరుల బృందం

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్యతో ఉంటుందని పలువురు ప్రజాప్రతినిధులు సూచించారు. బుధవారం ఉమ్మడి జిల్లాలోని పలు గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.

సదాశివనగర్ : ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజన సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని సదాశివనగర్ ఎంపీపీ గైని అనసూయ అన్నారు. మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్‌తో కలసి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న పాఠ్యపుస్తకాలను, ఏకరూప దుస్తులను ఉపాధ్యాయులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువుల్లో రాణించాలన్నారు. మంచి అర్హత గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉంటారని, వీరు అంకిత భావంతో పని చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కమలాకర్‌రావు, ఎంపీటీసీ బీరయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్, ఎంఈఓ యోసేఫ్, సీఆర్పీ నందురావు, రాణి తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని రెంజల్, దూపల్లి, కోనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంపీపీ రజిని కిషోర్, ఎంపీడీవో హెచ్.శ్రీనివాస్, ఎంఈఓ గణేష్‌రావు విద్యార్థులకు ఏకరూప దుస్తులను, ఉచిత పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద విద్యార్థుల చదువులకు కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ, పాఠశాలలలో మౌలిక సదుపాయాలను కల్పించి, నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని వారు పేర్కొన్నారు. నిరుపేద తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, దూపల్లి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు బి.వెంకటలక్ష్మి, కూనేపల్లి ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, పిఆర్‌టియూ మండల అధ్యక్షులు టి.సోమలింగంగౌడ్, దూపల్లి ఎంపీటీసీ మొనాభాయ్, ఏపీఎం చిన్నయ్య, మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మి, పాఠశాలలలోని ఉపాధ్యాయులు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సదాశివనగర్ : పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ



రెంజల్ : విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

తాడ్‌బిలోలిలో..

మండలంలోని తాడ్‌బిలోలి జిల్లా పరిషత్ పాఠశాలలో జడ్పీటిసి మేక విజయ సంతోష్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా నిరుపేద విద్యార్థులు అందరిని బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ, ఉపాధ్యాయులు, ఐకెపి సిబ్బంది తదితరులు ఉన్నారు.

రెంజల్ ప్రైమరీ పాఠశాలలో..

మండల కేంద్రమైన రెంజల్ ప్రైమరీ పాఠశాలలో చిన్నారులకు ఏకరూప దుస్తులతో పాటు, ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఏపీఎం చిన్నయ్య, పాఠశాల ప్రధాన ఉపధ్యాయురాలు అనురాధ, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఇందిరా దేవి, మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మి, సీసీ శ్యామల, సిఏలు, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన, అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యార్థులకు విద్యను అందిస్తున్నట్టు వివరించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం, పిల్లలు ఆడుకోవడానికి మైదానం అన్ని సౌకర్యాలు ఉంటాయని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అనిత, ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు గఫూర్ శిక్షక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి..

దోమకొండ : ప్రభుత్వం పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్ అన్నారు. దోమకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ప్రస్తుతం అనేక ఉత్తమ స్థాయిలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో వసతులు మెరుగు పరుస్తున్నామని, పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నామని వివరించారు. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాధ లక్ష్మి, పాఠశాల కమిటీ చైర్మెన్ స్వప్న, ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్‌లను విద్యార్థులకు ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి రాధా బలరాం, జడ్పీటీసీ శంకర్ నాయక్, ఎంపిటిసిలు తూర్పు రాజులు, కామెల్లి బాలరాజు, పత్తి శ్రీనివాస్, ఎంపిడివో రాజేశ్వర్, ఏంఈవో సేవ్లా, ఉపాద్యాయులు, పాఠశాల సిబ్బంది, వీఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య..

రామారెడ్డి : ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీపీ దశరథ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రంలో ఆయా పాఠశాలలకు నోట్‌బుక్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ యోసెఫ్, ఎంపీడీవో సవితా రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్‌రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ప్రధాన ఉపాధ్యాయులు మురళి, దేవుల, సిఆర్‌పిలు మహమ్మద్, యుగేందర్, సురేఖ, మౌనిక, పడిగెల శ్రీనివాస్, జంగం లింగం, శ్యామ్, లింబాద్రి నాయక్, పులి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



దోమకొండలో..



రామారెడ్డిలో..

ప్రారంభమైన వ్యవసాయ పనులు



విత్తనాలు వేస్తున్న కూలీలు

నవతెలంగాణ-గాంధారి

మండలంలో తొలకరి వర్షాలు పలకరించడంతో వివిధ గ్రామాల్లో రైతులు వ్యవసాయ పనులను ప్రారంభించారు. రైతులు తమ పొలాలల్లో విత్తనాలు నాటడానికి సిద్ధంగా ఉన్నారు.

డాక్టర్ బాలుకు సెలబ్రిటీ అవార్డు అందజేత



అవార్డు అందుకుంటున్న బాలు

నవతెలంగాణ-కామారెడ్డి

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన ప్రజా డైరీ మ్యాగజైన్ ఎడిటర్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా సెలబ్రెటీ అవార్డును ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలుకు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, ఆత్మీయ అతిథి టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేశారు. వ్యక్తిగతంగా 73సార్లు రక్తదానం చేయడమే కాకుండా 17 సంవత్సరాల నుండి ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందించడం, యువతకు రక్తదానంపై అవగాహన కల్పించడం, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సంవత్సర కాలంలోనే 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి నిలవడం ఆదర్శనీయమని అన్నారు. డాక్టర్ బాలు స్ఫూర్తిగా తీసుకొని యువత సామాజిక సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని అన్నారు. బాలు మాట్లాడుతూ.. ఈ అవార్డు రావడానికి సహకరించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తకు, ప్రజా డైరీ ఎడిటర్ సురేష్‌కు, కామారెడ్డి రక్తదాతల సమూహానికి, ఇండియన్ రెడ్‌క్రాస్ చైర్మన్ రాజన్న, సభ్యులకు, రక్తదాతలకు, మీడియా ప్రతినిధులకు అవార్డు గ్రహీత కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు ప్రొడ్యూసర్ మురళీమోహన్, సుమన్, దర్శక నిర్మాతలు ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి, డాక్టర్ విజయభాస్కర్, రామ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అక్షరాభ్యాసం

నవతెలంగాణ-పోతంగల్

మండల కేందంలో విద్యా సంవత్సర ఆరంభం రోజే విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండలాధ్యక్షులు సునీత చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం పాఠశాల యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు వివిధ పాఠశాలల విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిఓ మారుతి, గ్రామపంచాయతీ సెక్రటరీ చంద్రకాంత్, ఏపిఎం(ఐకేపి), విద్యాకమిటీ చైర్‌పర్సన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిలు, ఉపాధ్యాయులు, సూదం శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మిక సమస్యలు పరిష్కరించాలి

- బోధన్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన కార్మికులు



ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, రావాల్సిన బకాయి వేతనాలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, ఎడపల్లి మండల భోజన అధ్యక్షురాలు దేరడు లక్ష్మి ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యేకు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వేల కోట్ల రూపాయలు బకాయి రావాల్సి ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రోజురోజుకు నిత్యావసరాల ధరలు పెరుగుతున్నందున తమకు మాత్రం వేతనాలు ప్రభుత్వం పెంచడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క విద్యార్థికి 15 రూపాయలు నుంచి 30 రూపాయల వరకు స్లాబ్ రేటు ప్రభుత్వం పెంచితే తప్పకుండా వారానికి మూడుసార్లు గుడ్లను పాఠశాల బాల, బాలికలకు ఇస్తామని చెప్పారు. మండలంలోని చాలా పాఠశాలలో వంటగదిలేక చెట్ల కింద మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్నామని తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు వంట పాత్ర లేక అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి వంట పాత్రాలను తోపాటు, వంట గదిలో నిర్మించాలని ఆమె ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని కోరారు.

వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలి

- ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-భిక్కనూర్

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శులకు, వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం మండలంలోని బస్వాపూర్, పెద్దమల్లారెడ్డి, అయ్యవారిపల్లి, కాచాపూర్, లక్ష్మీదేవునిపల్లి గ్రామాలలో పర్యటించారు. బస్వాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. హెల్త్ సబ్‌సెంటర్‌ను సందర్శించి సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే గ్రామాలలో మిషన్ భగీరథ సర్వేను సిబ్బంది చేత పర్యవేక్షించారు. గ్రామాలలో కంపోస్ట్‌షెడ్, గ్రామపంచాయతీ సిబ్బంది చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి ఎక్కడ కూడా చెత్త లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు మౌనిక, దయాకర్, సుమలత, లక్ష్మి, లావణ్య, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-రామారెడ్డి

పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన రామారెడ్డిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుమ్మరి నారాయణ (52) గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆస్పత్రిలో చికిత్స చేయించినా ఆరోగ్యం బాగుపడలేదు.

అప్పులు ఎక్కువై మనస్థాపం చెంది పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు గమనించి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి 11 గంటలకు మృతి చెందాడు. భార్య రాజమణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దాలి

- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-బోధన్/ఎడపల్లి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్నిరకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తుందని కావున ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన చదువు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో రాకాసిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయన విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపి ఆర్థికంగా ఇబ్బంది పడవద్దని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చదువును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, దుస్తులతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో 75శాతం విద్యార్థులకు చదువు రావాలని ఉపాధ్యాయులకు కావలసిన శిక్షణ అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెంచి ప్రభుత్వానికి గౌరవం తేవాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో వారు ముందుకు సాగేలా చూడాలన్నారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జెసి)లో అర్ధాంతరంగా నిలిచిపోయిన బాలుర, బాలికల మరుగుదొడ్లను పరిశీలించిన ఆయన అవి పూర్తయ్యేలా నిధులు మంజూరు చేస్తానన్నారు. అలాగే మరుగుదొడ్లలో దుర్వాసన రాకుండా టైల్స్ వేయవద్దని ఫ్లోరింగ్‌తో పనులు చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వ విద్యనే కాకుండా వైద్యంలో కూడా నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్యను పెంపొందించి ప్రైవేటుకు ధీటుగా బోధించాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల జేసిలో మరుగుదొడ్లను పరిశీలించి కావలసిన నిధుల కోసం ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికారులను సూచించారు.

దుస్తులు పంపిణీ చేశాం..

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభించిన తొలిరోజే జిల్లాలో విద్యార్థులకు లక్ష 12 వేల ఏకరూప దుస్తులను పంపిణీ చేసినట్టు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. బోధన్ పట్టణంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడమే కాకుండా నాణ్యమైన విద్యను అందిస్తు న్నామన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పించ డానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా సౌకర్యాలు ఏర్పాటు చేస్తునట్టు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు సదుపాయాల కల్పన కాకుండా నిధులను సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో 792 పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు ఈ కమిటీల ద్వారా ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. మొదటి రోజు 1.12 లక్షల మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు పుస్తకాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మెప్మా, గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు బట్టలు కుట్టించినట్లు తెలిపారు. అలాగే ఈ సంవత్సరం జిల్లాలో 103 మంది పదో తరగతి విద్యార్థులు 10 జీపిఏ సాధించారని పేర్కొన్నారు. 158 పాఠశాలల్లో విద్యార్థులు 100శాత్వం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్ర సాద్, రాష్ట్ర కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మానాల మోహ న్‌రెడ్డి, ఆర్డిఓ అంబదాస్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ వెంకట సత్యనారాయణ, ఎంఈఓ నాగనాథ్, ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, పాఠశాల హెచ్ఎం బాలచంద్రం, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎడపల్లి : ప్రభుత్వ పాఠశాలలోనే ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బడిబాట ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలో ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభమైన సందర్భంగా ఎడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పాఠశాల బాల,బాలికలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోనే 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న బోధన తీరు బాగుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. బాల బాలికలు ఉపాధ్యాయులు చెప్పే చదువుపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఎడపల్లి మండల విద్యాశాఖ అధికారి రామారావుతో మాట్లాడారు. కమిటీ పథకంలో ఎడపల్లి మండలంలో 24 పాఠశాలలు ఎంపికైనందున ఇప్పటివరకు ఎన్ని పాఠశాలలు మరమ్మత్తులు పూర్తయ్యాయి. మిగులు పాఠశాలలో పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మండల విద్యాశాఖ అధికారి రామారావును బోధన్ ఎమ్మెల్యే పొద్దు టూరు సోషల్ రెడ్డి ఆదేశించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు, పాఠశా లలోని బాల, బాలికలలో దాగి ఉన్న నైపుణ్యాన్ని బయటకు తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన నొక్కి చెప్పారు. అంతకు ముందుగా పాఠశాల ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శ న్‌రెడ్డి, డిఆర్డిఏ పిడి సాయగౌడ్‌ను ఘనంగా సన్మానించారు. జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గప్రసాద్ రావు, జెడ్పి ఉపాధ్య క్షురాలు రజితా ఎల్లయ్య, యాదవ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బిల్లా రామ్మోహన్, ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాసరావు, మండల కోశాధికారి బొబ్బిలి శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచులు పొల్ద భాస్కర్‌రెడ్డి, అమానుల షరీఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక ప్రియుడు ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోధన్

నిత్యం ప్రభుత్వ పాలన పరంగా ప్రజలలో తిరుగుతూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ నిత్యం బిజీగా ఉండే మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి బుధవారం బోధన్ నియోజకవర్గంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాస్త తీరిక దొరకడంతో తాను కూర్చున్న సీట్లోనే ఓ పుస్తకాన్ని తీసుకొని చదువుతూ పుస్తకంలో నిమగ్నమయ్యారు. పుస్తకాలు మంచి జ్ఞానాన్ని అందించే నేస్తం. పుస్తకాలను చదివితే ఎవరైనా సరే అందులో లీనమవడం తథ్యమనేది ఈ దృశ్యం నిరూపించింది.



పించన్ కోసం నిరీక్షిస్తున్న వృద్ధులు

- జూన్‌నెలలో 12రోజులు గడిచినా ఎదురుచూపులే

నవతెలంగాణ-మోపాల్

మోపాల్ మండలంలోని వివిధ గ్రామాలలో ఇప్పటివరకు దాదాపు నెల ప్రారంభమై 12 రోజులు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు గ్రామాల్లో వృద్ధాప్య పింఛన్ గాని వివిధ రకాల పింఛన్స్ కూడా అందలేదు. ప్రతినెలా ఐదో తారీకు వరకు అందరికీ కూడా పోస్ట్ ఆఫీస్ ద్వారా పింఛన్ అందేది. జూన్‌నెల రెండోవారం గడుస్తున్నా మోపాల్ మండలంలో 8300మంది, జిల్లాలో వేలాది మంది పింఛన్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి త్వరగా పెన్షన్ డబ్బులు అందే విధంగా చూడాలని వృద్ధులు కోరుతున్నారు.

దోమలద్వారా వ్యాపించే వ్యాధుల్ని నియంత్రిద్దాం

- వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్
- డెంగ్యూ చికెన్ గున్యా ఫైలేరియా మెదడువాపుపై అవగాహన కల్పించాలి
- దోమల నివారణ మందు స్ప్రే చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సహకారంతో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నియంత్రించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ తెలియజేశారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రోగ్రాం ఆఫీసర్ల, సబ్ యూనిట్ ఆఫీసర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి హ్యాబిటేషన్ పరిధిలో హౌస్ హెహోల్డ్ పరిధిలో దోమల నియంత్రణ జరగడానికి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గృహ సందర్శన ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి సమాచారాన్ని తెలియజేయాలని, ఉపకేంద్రస్థాయిలో గ్రామపంచాయతీ స్థాయిలో బిఎస్సి స్థాయిలో వివిధ శాఖల సహకారంతో గ్రామసభలు ఉపకేంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోతోపాటు పాఠశాల కళాశాలలో జరిగే వివిధ సమావేశాల్లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా ఫైలేరియా మెదడువాపు లాంటి వ్యాధులపై అవగాహన కలిగిస్తూ దోమలు పుట్టకుండా, కొట్టకుండా జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకు వివరించాలన్నారు. పర్యవేక్షక సిబ్బంది ఆశా కార్యకర్త నుండి సమాచారాన్ని సేకరిస్తూ అనుమానిత జ్వర పీడితుల వద్ద నుండి రక్త నమూనాలను సేకరిస్తూ పరీక్షిస్తూ చికిత్స అందించాలని డెంగ్యూ వ్యాధిగ్రస్తులు నమోదైతే వారి గృహంలో నివసిస్తున్న వారందరినీ కుటుంబ సభ్యుల్ని వారి ఇంటి చుట్టుపక్కల ఉన్న 100 ఇళ్లలో మస్కిటో దోమల నివారణ మందు స్ప్రే చేయాలని తెలిపారు. పీహెచ్సీ వైద్యాధికారి తప్పకుండా డెంగ్యూ వ్యాధిగ్రస్తుని ఇంటిని సందర్శిస్తూ యాంటీ లార్వల మెజర్స్ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని పంచాయతీరాజ్, మున్సిపాలిటీలాంటి డిపార్ట్మెంట్లని చురుకుగా పాల్గొనేలా చేయాలని వివిధ డివిజన్లో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ ప్రోగ్రామ్ ఆఫీసర్లు దోమల నియంత్రణకు సంబంధించి జరిగే ప్రతి కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని, మలేరియా సబ్యుని ఆఫీసర్లందరూ ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిరంతరం జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. వాటర్ స్టాగ్నేషన్ పాయింట్స్ నీటి నిల్వలని గుర్తించి వాటి నమోదు చేసి సత్వరమే వాటిని పూడ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత సంవత్సరం నమోదైన డెంగికేసుల కంటే ఈ సంవత్సరం ఎక్కువ డెంగ్యూ కేసులు నమోదు కాకుండా సాధ్యమైనంత మట్టుకు డెంగి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోరారు.

జూమ్ మీటింగ్‌లో వివిధ మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సూపర్వైజర్ లకు, పర్యవేక్షక సిబ్బందికి రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం లో భాగంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పై జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్ గారు మరియు డిఐఓ డాక్టర్ అశోక్ తీసుకున్నారు.

20నుండి నులిపురుగుల దినోత్సవం..

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని జూన్ 20వ తారీకు నుంచి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోళ్ళు మాత్రలు వేయడం జరుగుతుందని అన్నారు. ఒకవేళ అనివార్య కారణాల వల్ల ఆ రోజు మిస్ అయిన విద్యార్థులకు జూన్ 27న ఆల్బెండజోలు మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

అన్ని పీఎస్సీల పరిధిలో వైద్యాధికారులందరూ వివిధ శాఖల సిబ్బందికి, పిఎస్సి సిబ్బందికి మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై నిర్వహించి అర్హులైన వారి జాబితాను ఆల్బెండజోల్ మాత్రల అవైలబిలిటీ, పాఠశాలకు, కళాశాలకు వెళ్ళని రిజిస్టర్ కాని విద్యార్థుల జాబితాను ఆశ అంగన్వాడీల ద్వారా తయారు చేయించాలని ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరినీ కూడా 100శాతం ఆల్బెండజోల్ మాత్రలు వేయించేలాగా చూడాలన్నారు.

ఒకటి నుంచి రెండు సంవత్సరాల మధ్య పిల్లలకి అరమాత్ర రెండు చెంచాల మధ్య పౌడర్ చేసి కొద్దిపాటి నీటితో ఇవ్వాలని, రెండు నుంచి మూడు సంవత్సరాల మధ్య పిల్లలకు ఒక ఆల్బెండజోల్ మాత్రం పొడిచేసి కొద్దిపాటి నీటితో ఇవ్వాలని, మూడు నుంచి 19 సంవత్సరాలలో పిల్లలందరికీ ఒక ఆల్బెండజోల్ మాత్ర బాగా నమిలి చప్పరించి తీసుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా డి.హెచ్ ఘన్పూర్ వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం డి చోస్ ఆర్మూర్ నిజామాబాద్ బోధన్ డాక్టర్ రమేష్ సార్ డాక్టర్ అంజన డాక్టర్ విద్య మరియు ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ లావణ్య డాక్టర్ నాగరాజు డాక్టరు అశోక్ డాక్టర్ రాజు, డాక్టర్ వినీత్ ఏవో చందర్ డిహెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు , డిస్టిక్ మేనేజర్ సచిన్, కోఆర్డినేటర్, వెంకటేశం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్

నేటి నుంచి పచ్చల నడకుడ గ్రామంలో 144 సెక్షన్

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండలంలోని పచ్చలనడకుడ గ్రామ విడిసి సభ్యుల కి, ప్రజల కి నేటి నుంచి ఒకటి నాలుగు నాలుగు సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్సై కె వినయ్ బుధవారం తెలిపారు. పచ్చలనడకుడ గ్రామంలో నుండి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, వేల్పూర్ ఆదేశాల మేరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది .కావున గ్రామంలో నలుగురు, అంత కంటే ఎక్కువ ఎక్కడ కూడా గుమిగూడి ఉండరాదని అన్నారు. అలా ఎవరైనా గుమిగూడితే వారిపై చట్ట రీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సకాలంలో పనులు పూర్తిచేయాలి

- అదనపు కలెక్టర్ అంకిత్
- అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలన



పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ - బాల్కొండ

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ బుధవారం పరిశీలించారు. సకాలంలో పనులు సంపూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో 10జిపిఎ గ్రేడ్ సాధించిన విద్యార్థిని సొన్న హర్షికను అభినందిస్తూ సన్మానించారు. ఆయన వెంట తహశీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంఈఓ బట్టు రాజేశ్వర్, ఉపాధ్యాయుల బృందం ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మినీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

- 20 వరకు గడువు
- రీజినల్ కోఆర్డినేటర్ సంపత్ కుమార్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లాలోని మాక్లూర్ గిరిజన సంక్షేమ మినీ గురుకులంలో ఒకటవ తరగతిలో కొత్త అడ్మిషన్లు, 2 వ తరగతిలో (01), 5 వ తరగతిలో (06) మిగిలిన ఖాళీ సీట్లకు ఎస్టీ విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని రీజినల్ కో ఆర్డినేటర్ టి.సంపత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆమోదం ప్రకారం అడ్మిషన్లు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తిగల ఎస్టీ బాలికలు సంబంధిత పాఠశాలలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. మాక్లూర్ మండలానికి చెందిన విద్యార్థినులకు తొలి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సీట్లు మిగిలిన పక్షంలో ఇతర మండలాల వారికి అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ఒకటవ తరగతిలో చేరే విద్యార్థులు ఐదు సంవత్సరాల వయసు పూర్తి చేసుకున్న బాలికలు ఆధార్ కార్డ్, జనన, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతోపాటు రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను తీసుకొని దరఖాస్తు ఈ నెల 20 వరకు సమర్పించాలని తెలిపారు. విద్యార్థులను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. మినీ గురుకులంలో సీబీఎస్ఈలో విద్యాబోధన ఉంటుందని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

2024-25 సంవత్సరంలో షెడ్యూల్ కులాలకు చెందిన ఉమ్మడి జిల్లాలో న్యాయశాస్త్ర (ఎస్‌సిఅడ్వకేట్) పట్టభద్రులను ఎంపిక చేయుటకై వెబ్‌సైట్ వశ్రీఖఅస్త్రుఖువజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ ఆన్‌లైన్‌లో జూన్ 7 నుంచి జులై 6లోపు నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శశికళ ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు షెడ్యూల్ కులాలకు చెందిన జిల్లా అభ్యర్థులకు (8) సీట్లు మంజూరైనవని, అభ్యర్థులు బార్ కౌన్సిల్లో రిజిస్టర్ అయి ఉండవలెనని, అభ్యర్థి తండ్రి, సంరక్షకుని సంవత్సర ఆదాయము రూ.2,00,000. లకు మించరాదని తెలిపారు. శిక్షణ 3 సంవత్సరాల కాలంలో అభ్యర్థికి నెలకు రూ.3,000 చొప్పున స్టైఫండ్ చెల్లించబడునని, రూ.50,000లు నమోదు రుసుమును రీఇంబర్స్మెంట్ పద్ధతిన చెల్లించునని పేర్కొన్నారు. కావలసిన పుస్తకములు, ఫర్నిచర్ కొనుగోలు చేయుటకు నియమ నిబంధనలకు లోబడి చెల్లించబడునని అన్నారు. ఆసక్తి అర్హత గల షెడ్యూల్ కులాలకు చెందిన న్యాయశాస్త్ర పట్టభద్రులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని షెడ్యూల్ కులాల అభివృద్ధి కార్యాలయం, రూమ్ నెం.102 కొత్త కలెక్టరేట్ కార్యాలయం, నిజామాబాద్ నందు సమర్పించలని పేర్కొన్నారు. అభ్యర్థులను జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో జూలై 15న ఎంపిక చేయబడునని తెలిపారు.

'ప్రపంచ బాలకార్మికుల వ్యతిరేక దినం' వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో బుధవారం ఎస్పీ సింధు శర్మ చేతుల మీదుగా సాధన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'ప్రపంచ బాలకార్మికుల వ్యతిరేక దినం' వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లాలో సాధన సంస్థ ఆక్సెస్ టు జస్టిస్ ఫర్ అల్ ప్రాజెక్ట్‌లో భాగంగా సాధన సంస్థ చేస్తున్న కార్యక్రమాల గురించి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కొప్పుల రవి వివరించారు. పిల్లల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం పట్ల సంస్థ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ సిబ్బంది, ఆక్సెస్ టు జస్టిస్ ఫర్ అల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కొప్పుల రవి, సాధన సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయాలి

- ఏఐపీకేఎస్ కలెక్టరేట్ ఎదుట ధర్నా, వినతి
- కల్తీ విత్తన, ఎరువు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఖరీఫ్ సీజన్లో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు 50 శాతం సబ్సిడీతో రైతులకు అందించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) ఆధ్వర్యంలో నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి బి. దేవారం మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో 6 గ్యారంటీలో ఒకటిగా ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పటికి చేయకపోవడం శోచనీయమని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై పనులు చేస్తున్నప్పటికీ రుణాలు మాఫీ గాక కొత్త రుణాలు లభించక ప్రవేట్ వడ్డీ వ్యాపారులని ఆశ్రయించి అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారని, దీని బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని తెలిపారు. రైతు భరోసా పూర్తి స్థాయిలో ఇవ్వక పోవడం సరి కాదని అన్నారు. జిల్లాలో ఆరు లక్షల ఎకరాల్లో సాగు అవుతుండగా ఎరువులు, వ్యవసాయ ఉత్పత్తి పరికరాల ధరలు పెరిగాయని, 50శాతంపై రైతులకు మార్క్‌ఫెడ్ ,సహకార సంఘాల ద్వారా సప్లై చేయాలని అన్నారు. రైతు కుటుంబాలకు పశు పోషణకు 50 శాతం సబ్సిడీఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకాన్ని ప్రతి ఎకరాకు బ్యాంక్ అప్పుతో సంబంధం లేకుండా ప్రభుత్వమే ప్రీమియం కట్టి చేయించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు వెంటనే అమలు చేయాలని అన్నారు. వర్షాధారం పైనే కాకుండా బోరు బావుల కింద డ్రిప్ ద్వారా 9 మిలియన్ విద్యుత్ యూనిట్లు వాడకం జరిగే అంచనా ఉందని.. ఎలాంటి విద్యుత్ కోతలేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వానికి గుర్తు చేశారు. జిల్లా అధ్యక్షులు సారా సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ.. రెండు మూడు సంవత్సరాలుగా అకాల వర్షాలతో పంట నష్టపోయిన గతప్రభుత్వం పరిహారం చెల్లించలేదని. సర్వేలు మాత్రమే చేశారని నూతన ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.. కల్తీ విత్తన, ఎరువు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కౌలు రైతులకు అన్ని స్కీములు అమలు చేయించాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో బాబన్న, పుట్టి నాగన్న, యు.రాజన్న, గంగారాం, శంకరన్న, సాయి రెడ్డి, బాలయ్య, సుల్తాన్ సాయిలు, కిషోర్, మల్కి లింబాద్రి, ఈ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐపీకేఎస్ నాయకులు

వరంగల్‌కు "డీలక్స్" బస్సు సౌకర్యం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పట్టణ పరిసర ప్రయాణీకులకు నిజామాబాద్ నుంచి వరంగల్ మార్గంలో పెరిగిన రద్దీకి అనుగుణంగా ఉదయం, సాయంత్రం సమయాలలో కొత్తగా "డీలక్స్" బస్సు సౌకర్యం కల్పించబడినదని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిజామాబాద్ రీజనల్ మేనేజర్ జానిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.నిజామబాద్ నుంచి వరంగల్‌కు ఉదయం 6గంటలనుండి 4గంటలకు వరకు సర్వీసులు ఉంటాయని, ఈనెల 13 నుండి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ సర్వీసులను సద్వినియోగ పర్చుకోగలరని కోరారు.


వినియోగదారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం

- విద్యుత్ అధికారులు

నవతెలంగాణ-సదాశివనగర్

వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక ఫోరం ప్రతినిధులు రామకృష్ణ, రాజగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల సమావేశానికి వివిధ మండలాల నుంచి రైతులు హాజరై సమస్యలపై 63 వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ, మండల స్థాయిలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తాము పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కరెంట్ సరఫరాలో తరచూ అంతరాయం, హెచ్చుతగ్గులు, మీటర్ సమస్య, ఎక్కువ బిల్లులు, ట్రాన్స్‌ఫార్మర్లలో ఓవర్‌లోడ్‌తో దగ్ధమవడం, బిల్లుల పేరులో మార్పు, స్తంభాల మార్పు, లూజ్‌లైన్లు వంటి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏడిఈ సిజీఆర్ఎఫ్ కృష్ణ, డిఈ సాలియానాయక్, ఏడిఈ ఓపి నరేష్ కుమార్, స్థానిక ఏఈ ధర్మారెడ్డి, రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలు, సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే



అన్నదానంలో వడ్డన చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోధన్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిడిపి పార్టీ అభిమానులు ఎన్టీఆర్ అభిమానులు నిర్వహించిన అన్నదానంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని అన్నదానం చేశారు. నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో టిడిపి అభిమానులు సంబరాలు నిర్వహించారు కార్యక్రమంలో శివన్నారాయణ ,హనుమంతరావు, పావులూరు వెంకటేశ్వరరావు, అడ్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైశమ్యాలు సృష్టిస్తున్న బీజేపీపై పోరాడాలి

- సీపీఐఎంఎల్ మాస్‌లైన్



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంచందర్

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజాస్వామ్య దేశంలో వైశమ్యాలు సృష్టిస్తున్న బీజేపీ పై పోరాడాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. జి రాంచందర్ పిలుపునిచ్చారు. పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతుల మూడవ రోజు బుధవారం నిర్వహించారు. కులం-వివిధ ధోరణులు అనే అంశం పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పృథ్వీ అధ్యక్షతన జరిగిన క్లాసును సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.జి రాంచందర్ బోధించారు. దేశంలో కులం, మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు పెంచుతూ ప్రభుత్వాలు అభివృద్ధిని, సంక్షేమాన్ని వదిలేసి విభజన రాజకీయాలకు పునుకున్నయీ అన్నారు.అలాగే దేశంలో రాష్ట్రంలో విద్య, వైద్యం ప్రయివేటు, కార్పొరేట్ అధీనంలో వెళ్ళిన తరువాత పేదలకు మెరుగైన విద్య, వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. అందుకే ప్రగతిశీల విద్యార్థులుగా సమానత్వ సమాజాన్ని ఆకాంక్షిస్తూ విద్యార్థి, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వలపై ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్.నాగేశ్వర్ రావు, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.రామకృష్ణ, నామాల ఆజాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్,నరేందర్, సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, సాయి, కోశాధికారి సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్క గణేష్, వెంకటేష్, సీతారాం, తిరుపతి, కావ్యదీపిక తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

- ముగ్గురిపై కేసు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది బుధవారం మాచారెడ్డి మండలం లో ని పలు గ్రామాల్లో ని నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సోమరంపేటకు చెందిన చిట్టవేని నర్సయ్య ఇంట్లో 03 లీటర్ల నాటుసారా లభ్యం కాగా, అయన్ను విచారించగా సోమరంపేట కు చెందిన మాలోత్ వీణ దగ్గర తీసుకున్నట్టు తెలిపారు. .మాలోత్ వీణ ఇంటి లో సోదాలు నిర్వహించగా అక్కడ 05 లీటర్ల నాటు సారా లభ్యం అయింది. ఆమె నాటు సారా తయారీకి బెల్లం గుగులోత్ దేవేందర్ దగ్గర కొనుగోలు చేసినట్టు తెలిపింది. ఈ ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు కామారెడ్డి ఎక్సైజ్ సీఐ విజయకుమార్ తెలిపారు. గతంలో బైండ్ ఓవర్ అయినా కూడా మళ్లీ నాటు సారా తయారీ చేసిన నెమలి గుట్ట తండా కు చెందిన మలోత్ సునీతపై బైండ్ ఓవర్ ఉల్లంఘించిన కారణంగా జరిమానా విధించినట్టు తెలిపారు. నాటు సారా తయారీ చేసినా అమ్మినా వాటి తయారీకి ముడి సరుకు అందించినా కూడా కఠిన చర్యలు ఉంటాయని సిఐ అన్నారు. ఈ దాడుల్లో ఎస్సై విక్రమ్, సిబ్బంది సిద్ది రాములు, ఆంజనేయులు, రమ, శ్రీ రాగ పాల్గొన్నారు.



పట్టుకున్న నాటుసారా

కాంగ్రెస్ నాయకునికి స్వాగతం



నవతెలంగాణ-భీంగల్

ఇటీవల అమెరికా పర్యటన ముగించుకుని బుధవారం బాల్కొండ నియోజకవర్గానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ కు మండల కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ స్వాగత కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువనాయకులు దైడి.సురేష్, మొహమ్మద్ అబ్దుల్ జుబేర్, సయ్యద్ నవీద్ భాయ్, మహమ్మద్ జీషన్, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

మిత్రుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని కిసాన్‌నగర్ గ్రామానికి చెందిన గజ్జల నరసింహులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మరణించిన మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని, ఆయనతోపాటు కలిసి ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 2006-07 సంవత్సరం పదవ తరగతి చదివిన మిత్రుల బృందం 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం నరసింహులు కుటుంబసభ్యులకు అందజేశారు. భవిష్యత్తులోనూ తమ మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.



ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

బస్టాండులో ఘోర ప్రమాదం

- రెండు కాళ్లపై వెళ్లిన ఆర్టీసీ బస్సు



నవతెలంగాణ-ఆర్మూర్

మహిళ రెండు కాళ్ల పైనుంచి ఆర్టీసీ బస్సు వెళ్లిన సంఘటన బుధవారం ఆర్మూర్ బస్టాండ్ పరిధిలో చోటుచేసుకుంది. నిజామాబాద్ నుండి నిర్మల్ వెళ్తున్న బస్సు ఆర్మూర్ బస్టాండ్ లో గల స్టేజి వద్ద నిలుపగా డ్రైవర్ బస్సులు గమ్యస్థానానికి చేర్చడం కోసం వెనుకకు తీస్తున్న క్రమంలో సుజాత (50) బస్సు ఆపమంటూ వెనక నుండి పరిగెత్తుకుంటూ వచ్చింది. అది గమనించని బస్సు డ్రైవర్ ఆమెను ఢీకొనడంతో బస్సు వెనక చక్రాలు ఆమె రెండు కాళ్లపై నుండి వెళ్లడంతో నుజ్జు నుజ్జు అయ్యాయి. ఘటనాస్థలానికి చేరుకున్న ఎస్సై అశోక్ అంబులెన్స్‌ను పిలిపించి బాధితురాలిని ఆసుపత్రికి తరలించి బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

గగ్గుపల్లి గ్రామంలో ఒకరు అనుమానాస్పద మృతి

మండలంలోని గగ్గుపల్లి గ్రామానికి చెందిన రాంపురం పోషన్న(55) అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది . వ్యవసాయ క్షేత్రానికి పని చేయడానికి ఉదయం వెళ్లగా ఎంతవరకు తిరిగి ఇంటికి రాకపోగా అనుమానం వచ్చిన భార్య వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి చూడగా అక్కడే పడి ఉన్న భర్త మృతదేహం కనిపించడంతో అటు గ్రామస్తులకు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహం అనుమానాస్పదంగా ఉండడంతో కరెంటు షాక్ పెట్టి ఆనవాళ్లు కనిపించడంతో ఎవరో నా భర్తను కరెంటు షాక్ పెట్టి హత్య చేశారని మృతుని భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

16న కవి సమ్మేళనం

- శ్రీశ్రీ గాన విభావరి

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా ఈ నెల 16న (ఆదివారం) సాయంత్రం 5గంటలకు స్థానిక న్యూ అంబేద్కర్ భవనంలో శ్రీ శ్రీ వర్ధంతి నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ యాదిలో జిల్లా స్థాయి ద్విభాషా కవి సమ్మేళనం శ్రీశ్రీ గాన విభావరి నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రముఖ వక్తగా ఓ.యు ప్రొఫెసర్ ఖాసీం, పురప్రముఖులు హాజరవుతున్నారని కార్యక్రమం సమన్వయకర్త సిర్పలింగం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కర పత్రాలను ఆవిష్కరించారు. శ్రీశ్రీ రచనలు తెలుగు సాహిత్యంలో చిరకాలం గుర్తుంటాయని, శ్రీశ్రీ ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. శ్రీశ్రీ జాతీయ అవార్డు గ్రహీత అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని కవులు, కళాకారులు యువజనులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తిరుమల శ్రీనివాస్ ఆర్య,ఎన్. దాసు, చంద్రశేఖర్, సురేష్ బాబు, మద్దుకూరి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎల్ఓసి అందజేత



నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామానికి చెందిన గుండ గంగాధర్ అనారోగ్యంతో బాధపడుతూ.. హైదరాబాద్ లోని నిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.ఆయన చికిత్స కోసం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డిని బాధిత కుటుంబ సభ్యులు సంప్రదించగా.. ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం లక్షా 80 వేల రూపాయల ఎల్ఓసిని బాధిత కుటుంబానికి ఇప్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సునీల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

సరస్వతి శిశుమందిర్‌లో గాయత్రి యజ్ఞం



యజ్ఞంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో ప్రముఖ పాఠశాల ఐయిన శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో బుధవారం గాయత్రి హెూమం నిర్వహించారు. పాఠశాల పునఃప్రారంభం కావడంతో గాయత్రి యజ్ఞం చేసినట్టు పాఠశాల యాజమాన్యం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవినాథ్, ఇందూరు విభాగ్ శిక్షనిక్ ప్రముఖ్ పక్కి శ్రీనివాస్, పాఠశాల ప్రభంధ కారిణి కమిటీ అధ్యక్షులు వంశీ కృష్ణ, ఉపాధ్యక్షులు జనార్ధన్ కిరణ్, రవికాంత్, రాం కిషోర్, ప్రధానోపాధ్యాయులు ముద్రకోల వినోద్ కుమార్, మేనేజ్మెంట్ గుద్దేటి భాను తేజ, అభిమన్యు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే తెలపాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ నిజామాబాద్ పాలకవర్గ ఎన్నికలు నిర్వహించుటకు సంఘంలో సభ్యులైనవారి ఓటరు జాబితాను జిల్లా మత్స్యశాఖ కార్యాలయం నిజామాబాద్ నోటీస్ బోర్డుపై అతికించినట్టు జిల్లా మత్స్యశాఖ అధికారి రాజనర్సయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఎటువంటి అభ్యంతరాలు, తప్పులు ఉన్నచో తగు ఆధారాలతో 3 రోజుల (పనిదినములలో)లోగా జిల్లా మత్స్యశాఖ కార్యాలయం నందు తెలుపాలని పేర్కొన్నారు.

పదిలో ఉత్తమ గ్రేడ్ సాధించిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 10జిపిఏ సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు. ఇందులో సన్మానం పొందిన 10 జిపిఏ సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎండీ ఫైజాన్‌ను ప్రధానోపాధ్యాయులు సాయన్న బుధవారం సత్కరించారు. ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, వందేమాతరం ఫౌండేషన్ సభ్యుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, బంగారు పతకాన్ని అందుకున్నట్టు ప్రధానోపాధ్యాయులు సాయన్న తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల పునఃప్రారంభం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పాఠ్య పుస్తకాల, ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు అజ్మత్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి శాంతికుమార్, ఉపాధ్యాయులు, సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని సన్మానిస్తున్న హెచ్ఎం

అనుమతి లేని మందులు విక్రయించొద్దు

- ఏవో లక్ష్మికాంత్‌రెడ్డి

నవతెలంగాణ-రెంజల్

అనుమతి లేని మందులు విక్రయించవద్దని ఏవో లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. వివన్ ఆగ్రో కెమికల్స్ సాటాపూర్ పెస్టిసైడ్స్ దుకాణంలో తనిఖీలను చేపట్టగా.. అందులో భాగంగా ఎఫ్ఎంసి, బేయర్, కార్టేవా, డౌ(ఎన్ఎసిఎల్)అను పెస్టిసైడ్స్ సంబంధించిన ప్రిన్సిపాల్ సర్టిఫికెట్ లేకుండా, పెస్టిసైడ్స్ వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించి ఆ కంపెనీలకు సంబంధించిన స్టాకు, తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు అమ్మకుండా నిలుపుదల ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను ఇచ్చిన స్టాకు విలువ రూ.8,72,419 విలువ కలిగి ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్

నవతెలంగాణ-ఆర్మూర్

ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దండి వెంకట్ అన్నారు. పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయం వద్ద బుధవారం మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెండింగ్ పిఎఫ్, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పీఆర్సీ తదితర సమస్యలను పరిష్కరించాలని అన్నారు. మున్సిపల్ కార్మికులకు 2021లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రకటించిన పీఆర్సీ డబ్బుల నుండి ఇంకా కొంత బకాయిలు ఉన్నాయి వాటిని వెంటనే చెల్లించాలని అన్నారు. ఔట్ సోర్సింగ్ కార్మికులకు చట్ట ప్రకారం ప్రతి నెలా పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ కార్మికులకు వేతనాల నుండి మున్సిపల్ నుండి చెల్లించాలని, లేకపోతే కార్మికులు ఏదైనా కారణం వల్ల మృతి చెందితే కుటుంబ సభ్యులకు రావాల్సిన పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, పెన్షన్ సౌకర్యం కోల్పోతున్నారని అన్నారు. కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. మున్సిపల్‌లో పని చేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనం 19500 ఇవ్వాలని అన్నారు. కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బిఎల్ టియు జిల్లా నాయకులు జి. శ్రీమాన్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి.రాజేశ్వర్, నాయకురాలు లత, సాయన్న, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దండివెంకట్

లక్ష్యం ఉంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలం

- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

లక్ష్య సాధన ఉన్నతంగా ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఈ విద్య సంవత్సరం ప్రారంభం సందర్భంగా అర్సపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, నగర మేయర్ దండు నీతు కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అర్బన్ నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో కనీస మౌలికసౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానని, దేశంలో పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించాలనే సంకల్పంతో కేంద్ర బీజేపీ ప్రభుతవం పని చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి సరిపడా నిధులు తీసుకొచ్చి అర్బన్‌లో ప్రభుత్వ పాఠశాలపైన ప్రతేక దృష్టి పెట్టి ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా తయారు చేసేవిదంగా కృషి చేస్తానని అన్నారు. స్కూల్ టీచర్స్, సిబ్బంది ప్రభుత్వ పాఠశాలలో బడి పిల్లల సంఖ్య పెరిగే విధంగా దానికి ప్రభుత్వ పాఠశాలలో వందశాతం రిజల్ట్ వచ్చేలా కృషి చేయాలని ఆదేశించారు. పిల్లలని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఉన్నతమైన లక్ష్య సాధన ఉన్నప్పుడే ఉన్నతమైన శిఖరాలను అధిరోహిం చగలమని, దేశ భవిష్యత్ నేటి బాలలపైన ఆధారపడి ఉందని, చదువు ఒక్కటే సమాజంలో ఆర్థిక, సామజిక అసమానతలను దూరం చేస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో 15 డివిజన్ కార్పొరేటర్ లావణ్య నవీన్, ఎంఇఓ రామారావు, ప్రధాన ఉపాధ్యాయులు వెంకట నారాయణ గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు, ప్రభాకర్, బట్టికిరి ఆనంద్, పవన్ ముందడ, కార్తీక్ పల్నాటి, మున్నా గౌడ్,15వ డివిజన్ అధ్యక్షులు కోవా రమేష్, నవీన్ పాల్గొన్నారు.



పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే, మేయర్

పోచారం ప్రాజెక్టు వద్ద ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని పోచారం ప్రాజెక్టు వద్ద గల గంగమ్మ ఆలయం వద్ద జడ్పీటీసీ సభ్యుడు మనోహర్‌రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గంగమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండిన తర్వాత 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోనున్నట్టు ఆయన పేర్కొన్నారు. గత 16 సంవత్సరాలు నుంచి వర్షాకాలం ప్రారంభంలో యధావిధిగా 5 కొబ్బరికాయలు కొట్టి ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండాలని కోరుకున్నట్లు అయినా తెలిపారు. ఆయన వెంట దుర్గారెడ్డి, కృష్ణ, ధనుంజయ్, మల్లేష్, వంశీగౌడ్ తదితరులున్నారు.

సొసైటీ పాలకవర్గం సమావేశం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అడ్లూర్, ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ సమావేశాన్ని చైర్మన్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్‌కో కంపెనీ వారు ఇచ్చిన డ్రోన్‌ను రైతులకు అందుబాటులో ఉంచి నానో యూరియా, నానో డీఏపీ పిచికారి చేయించాలని సమావేశంలో తీర్మానించారు. ప్రస్తుతం వరి మామూలు స్ప్రేయర్లతో పంటలో పిచికారి చేయడం కష్టతరమని, కావున డ్రోన్‌తో పురుగుమందులు, ఎరువులు పిచికారీ చేస్తే.. పంట దిగుబడి పెరిగి రైతులకు పెట్టుబడి తగ్గుతుందని తెలిపారు. బయట ధర కంటే సగం ధరలోని రైతులకు డ్రోన్‌తో పిచికారీ చేయించుటకు డ్రోన్ పైలెట్ శిక్షణ పొందిన సొసైటీ సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పశుపతి, డైరెక్టర్లు భాస్కర్, భత్తుల రాములు, ప్రవీణ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఉమామహేశ్వరరావు, ఎడ్ల నరసవ్వ, గంగామణి, లక్ష్మాగౌడ్, సీఈవో బైరయ్య, సిబ్బంది భైరేష్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలపై విభాగం బదిలీ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపాలిటీలో రెవెన్యూ (ఆర్ఓ) విభాగంలో విధులు నిర్వహించే జూనియర్ అసిస్టెంట్ ప్రసన్న కుమార్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో పింఛన్ విభాగానికి బదిలీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ బుధవారం తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆర్వో విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసన్న కుమార్ పై ఆరోపణలు రావడంతో ఆ విభాగం నుంచి తొలగిస్తూ నోటీసు ఇచ్చామన్నారు. ఆర్ ఓ విభాగంలో మరొకరిని నియమిస్తామని చెప్పారు. మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహించే సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

విచారణ చేయిస్తాం..అదనపు కలెక్టర్ అంకిత్..

మున్సిపాలిటీలో గల రెవెన్యూ విభాగంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ పై ఆరోపణలు వచ్చినందున విచారణ జరిపిస్తామని అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ రాంమందిర్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలను పరిశీలించడానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విచారణ జరిపి నివేదికను పంపించాలని మున్సిపల్ కమిషనర్ రాజును ఆదేశించారు. కమిషనర్ నివేదిక తర్వాత చర్యలు చేపడతామని ఆయన అన్నారు.

విత్తన షాపులు తనిఖీ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలో ఉన్న సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాలను వ్యవసాయ విస్తీర్ణ అధికారి వినోద్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విత్తనాలు విక్రయిస్తున్న సమయంలో రైతులకు విత్తనానికి సంబంధించిన బిల్లులు అందజేయాలని, ఏ విత్తనం ఎవరికి విక్రయిస్తున్నారో పూర్తి వివరాలు రికార్డు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో విత్తనాల షాప్ యజమానులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని బస్సులను తనిఖీ చేసి సీజ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఫిట్ నెస్ లేని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను తనిఖీ చేసి సీజ్ చేయాలి అని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో ఫిట్ నెస్ లేని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను తనిఖీ చేసి సీజ్ చేయాలని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోషమైన మహేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో దాదాపు 850 పైగా బస్సులు ఉన్నాయని, అయితే వాటిలో చాలావరకు ఫిట్ నెస్ లేనివి ఉన్నాయని అన్నారు. అదేవిధంగా చాలా ప్రైవేట్ విద్యా సంస్థలు కాలం చెల్లిన వాహనాలకు చిన్నచిన్న మరమ్మత్తులు చేయించి నడుపుతున్నారని తెలిపారు. అలాగే పరిమితికి మించి విద్యార్థులను బస్సులలో ఎక్కించుకోవడం, అనుభవం లేనటువంటి డ్రైవర్లను తక్కువ జీతానికి విధుల్లోకి తీసుకొని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను, వ్యానులను తనిఖీలు నిర్వహించి ఫిట్ నేస్ లేని వాటిని సీజ్ చేయాలనిరవాణా శాఖ అధికారిని కోరారు. సానుకూలంగా స్పందించిన అధికారి తనిఖీలు నిర్వహించి ఫిట్ నెస్ లేని బస్సులను సీజ్ చేస్తామని, పరిమితికి మించి విద్యార్థులు బస్సులో ఎక్కించి నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని అన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు గణేష్ నగర కమిటీ సభ్యులు వేణు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

తొర్లి, గుమ్మిర్యాల్ గ్రామాల్లో ఇసుక డంపులు పట్టివేత



పట్టుకున్న ఇసుక ట్రాక్టర్

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తొర్తి, గుమ్మిర్యాల్ గ్రామాల్లో ఎమ్మార్వో మహమ్మద్ యూసుఫ్ సిబ్బందితో కలిసి అక్రమ రవాణా చేస్తున్న ఇసుక డంపులను బుధవారం పట్టుకున్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం అర్ధరాత్రి గుమ్మిర్యాల్ గ్రామంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని సమాచారం తెలుసుకుని ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ నందు అప్పగించామన్నారు. బుధవారం తొర్తి గ్రామంలో ఇసుక డంపులను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.

డిగ్రీ దోస్త్ ఆన్లైన్ ప్రత్యేక కేటగిరి వారికి 13న ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

దోస్ ఆన్లైన్ డిగ్రీ ప్రవేశానికి 2024 -25 సంవత్సరానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రత్యేక కేటగిరి విద్యార్థులకు తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ధ్రువపత్రాల పరిశీలన అకాడమిక్ ఆడిట్ సెల్‌లో 13న గురువారం ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని దోస్త్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ కే.సంపత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిహెచ్‌సి (దివ్యాంగులు) సిఏపి, ఎన్‌సిసి, ఎక్స్ట్రా కర్రీక్యూలర్ ఆక్టివిటీస్ విద్యార్థులకు మాత్రమే సర్టిఫికెట్లు పరిశీలన జరుగుతుందని పేర్కొన్నారు.